



సమాజంలో తనచుట్టూ జరిగే ప్రతి సంఘటనకూ ప్రతిస్పందించే బమ్మిడి జగదీశ్వర రావు అనేక కథలు రాశాడు. స్త్రీవాద దృక్పథంతో కథలు రాసి ఇటీవలే 'రెక్కల గూడు' నిర్మించాడు. అతని బతుకు గతుకుల బండి దారి. శ్రీకాకుళం ప్రాంతాల్లోని బతుకుల్లోని అందరి గతుకులు అతనికి తెలుసు. ఆ మాటకొస్తే చాలామందికి తెల్సి ఉండొచ్చు - కానీ జగదీశ్వర రావుకి వాటిని పూడ్చే రహస్యం కూడా తెలుసు. అతని రచనలు చదువుతుంటే తడి తడిగా కన్నీరలుక్కుపోయినట్టు ఉంటుంది....అంతలోనే ఆ కన్నీరుని ఎవరో తుడుస్తున్న వెలుగు కనిపిస్తుంది. స్త్రీల జీవిత కోణాలెన్నింటినో చిత్రించిన బమ్మిడి -' ముళ్ల కిరీటం' లాంటి మొగుడి వల్ల ఛిద్రమయ్యే మగువ జీవితానికి పట్టిన చిత్రిక ఈ నవలిక.

## బమ్మిడి జగదీశ్వరరావు

# పెళ్లి కిరీటం

బొమ్మలు: జావేద్

"ఏ మనిసికయినా నోరు తినడానికిస్తే నీకు మాత్రం ఆ బగవంతుడు మాట్లాడడానికి ఇచ్చాడే గుంటకనా..."

అచ్చమ్మ నవ్వుతూ సేదని నూతిలో వేసింది. ఆమె చూపులు మటుకు అనురాధని చుట్టేసాయి.

"అయితేటి రాదమ్మా రొన్నాలుంతావా, నేకపోతే ఇస్కూలుందని గాని ఇలక్కనిపించి అలగ బయలెల్లిపోతావా?" వేసిన సేద తియ్యకుండానే అంది అచ్చమ్మ.

"లేదే... ఇక్కడే కాపురముండి నీలాగ ముసిలయిపోతాను..." అనురాధ ముళ్ళగోరింటమొక్క పెండిలో వుంటే పువ్వుల్ని ఏరుతూ సమాధానమిచ్చింది.

అప్పుడే పెరట్లోకి వచ్చిన కామమ్మ అది విని "మా రాదమ్మసలే వసపిట్ట. అవునే అచ్చమ్మ నీకు మాటలకు దొరికితే ఇంకేటుంది?కాటికెళ్ళిన దాక కబుర్లాడుతు ఇక్కడే కూచుండిపోతానంటావ్,..నరిపోయిందే.." తెచ్చిన తడి బట్టవిప్పి పెండిమీద ఆరబెట్టింది.

అచ్చమ్మ కామమ్మ మాటలు పట్టించుకోకుండా అనురాధతో అంది. "ఇయాలెలిపోతావ్, రేపెక్కడికెలిపోతావ్? రెండచ్చింతలు పడిపోని... అవి పడిపోతే కాపురమిక్కడే. అది ఎత్తు బెట్టీడమిక్కడే. ఇంకేటుంది కడాకి నాలాగ ముసిలయిపోడమూ ఇక్కడే.."

"తెల్లారే అన్నం ముద్ద చేసినానని మాయమ్మమ్మ రండచ్చింతలు ఏస్సింది" నవ్వుతూ సమాధానమిచ్చింది అనురాధ.

ఆ మాటకు అచ్చమ్మ తన డొక్కి పళ్ళు బయటపెట్టిమరీ నవ్వింది.

" సేనలేయేఁ! ... నందకూలిపోగలదు" మళ్ళీ అనురాధ అంది.

అచ్చమ్మ సేదని తీసి నుయ్యి నంద మీద పెట్టింది.

"అనమ్మా కామమ్మా! నీ కొడుక్కి తొందర లేకపోతే నీకు లేదే? ఇప్పుడది మనవరాలుగా వచ్చీపోతంది. కోడల్ని సేసానవనుకో.. ఈలమ్మతోటి ఇనక జగడముండదు. ఉమ్మిరి పనులప్పుడొచ్చి తీసుకెలిపోతన్నారని మాటుండదు. సెప్పకేం రొండు పప్పుమెతుకులెట్టిస్తే నాకింక ఈ బూమ్మీద పనుండదు. ఏటంతావ్?" అచ్చమ్మ తన అడ్డుగుండార ఎగేసుకుంది.

"మాయమ్మమ్మ ఏటంతాది? అవతల ముసిలోడు గొంతుకెండిపోయి సవ్వగలడు. ముందల నీళ్ళెత్తి కెళ్ళ మంటాది..." అనురాధ మాటకు అచ్చమ్మ ముచ్చటగా 'ముండపాప'అని తిట్టింది.

"అమ్మాఁ... " ఇంట్లోంచి పిలుపు.

"రాయే..రాయే రాదమ్మా. మీ మామవతల పిలుస్తండు. ఆడికి అన్నం పెడుదువుగానిరా , మీ తాత కళ్ళానున్నాడు నీ నెల్లి కూడెడతాను. అవతల ఎండెక్కిపోతంది.రా బేగిరా.." పిలుస్తూ కామమ్మ గబగబా రండడుగులు వేసి ఆగి 'అచ్చమ్మ వస్తానుండే' అని ఇంట్లోకి దూరింది.

అనురాధ ఏరిన పువ్వుల్ని పయ్యాడ చెంగులో వేసుకుని ఇంట్లోకి దూరుతూ అచ్చమ్మ వంక చూసింది.

"మీ మామకట ఏటో వడ్డించే.. ఎళ్ళే.." కళ్ళతో ఎకసక్కెం చేసింది అచ్చమ్మ.

"ఛీ..' సిగ్గువున్నట్టో లేనట్టో అచ్చమ్మకు అర్థం కాలేదు కాని అనురాధ ఇంట్లోకి నడిచే సరికే కంచం ముందు కూర్చున్నాడు ఆనందు.

"ఆడికి ఆలిస్సివయిపోతాది అన్నం పెట్టీమి.." కామమ్మ అనేసి తను కళ్లానికి వెళ్ళడానికి కావలసిన సామానులు సజ్జు చేసుకుంటోంది.

అనురాధ పయ్యాద చెంగులోని పువ్వుల్ని పళ్ళెరంలో వేసి తరువాత ఆనందుకి అన్నం వడ్డించింది.

"అన్నమేమిటింత మెత్తగా వుంది?"

ఆ మాటతో అనురాధ తలెత్తి చూడలేదు. కాలిన తన లేత చేతులవంక చూసుకుంది. ఎర్రని గాయాల మీద నల్లని మసి మందుపూసినట్టుగా వుంది. ఆ అరచేతిని ఊదుకుందామని బుగ్గల్లో గాలిని పట్టిందేగాని ఊదుకోలేదు.

"వంటావార్పు రాకపోతే... చేతకాకపోతే రేపు నన్నేం సుఖపెడతావు? ఇలా అయితే నేనే నీకు వండి పెట్టాలి. అప్పుడు నువ్వే నాకు మొగుడివి..."

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

కంచంలోని అన్నాన్ని అసహ్యంగా కలుపుతూ ఓ ముద్దని గొంతులోవేసుకొని గుటుక్కుమని మింగాడు. చేదు మింగినట్టు కళ్ళు మూసుకున్నాడు.

"ఇది అన్నమేనా?" ఆనందు అడిగాడు.

"పరమాన్నం... కొద్దిగ బెల్లమేస్తే..."

అనురాధ మాటకు వస్తున్న నవ్వుని ఆపుకుని "నిన్నెందుకు పంపించిందే మా అక్క..." అడిగాడు ఆనందు.

"మీయమ్మే నన్ను పంపించమని పోరితే..." అని, లేకపోతే తనకు రావలసిన అవసరంలేదన్నట్టుగా ముఖం పెటింది అనురాధ.

"కోడలివని..." వెక్కిరింతగా అన్నాడు ఆనందు.

"పో మామయ్యా నిన్నెవడు చేసుకుంటాడు..." అనురాధకు జంకులేదు.

"ఏటే గుంటకానా , పెద్దమాటలొస్తున్నాయి. కూతుర్ని కని కన్నోరింటికి కోడల్ని సేసి , ఆలమ్మకే ఈరకత్తె అవుదుమనీసి పుట్టగానే పేర్లెట్టీసిందే మీ యమ్మ..." ఎప్పుడొచ్చి ఈ మాటలన్నీ వింటోందో, అచ్చమ్మ పెరటి దువ్వారం దగ్గరే వుండి అంది.

"ఆలిద్దరికెప్పుడూ వున్నిదే. అది చిన్నగుంట. దాని మాట తీరవే అంత. లేకపోతే ఇది పుడితే ఊరంతా ఆనందుకి పెళ్ళాం పుట్టిందన్నారు. దానిపేరు అనురాదనీసి దానికి తెనుసేమో గాని ఊర్లోని ఎవర్నడిగినా ఆనిగాడి పెళ్ళమేనంటారు. ఆ



సంగతి దానికీ తెలుసు గాని టెక్కు.. సర్లేగాని నీను కళ్ళాని కెళ్ళాల..." అంది కామమ్మ బయర్దేరుతూ.

"మూడు ముళ్ళు పడిపోతే మూతిమూసుకుంతాది. కర్రవంపు పొయ్యి తీరుస్తుందని... అప్పుడుంది.." అచ్చమ్మ మాట.

ఎందుకో అనురాధ మూగగా వుండిపోయింది.

కామమ్మ కళ్ళానికి వెళ్ళిపోయింది. ముసిలోడు పిలుపుకొస్తే అచ్చమ్మ వెళ్ళిపోయింది. ఆనందు తిని త్రేన్చి లేచాడు.

ఆనందు కడుక్కున్న చేతిని చనువుగా అనురాధ వీపుకు రాసి తుడుస్తూ "ఇలాగయితే నేన్నీకు పనికి రాను. మంచి వంటొచ్చిన మగాణ్ని వెతుక్కోవాలి మా అక్క..." అని బుగ్గ గిల్లాడు.

అనురాధ చలించలేదు.

ఆనందు వీధిలోకి వెళ్ళిపోయాడు.

ఎంగిలి కంచాల్ని కడిగి, కంబారి వస్తే పశువుల కుడితి మరిగించి అందిచ్చి- నడుంలాగి కూర్చుంది అనురాధ.

ఇంతలో కళ్ళానికి రమ్మని కబురు. వారం రోజులయిన పేదవుండిపోయింది, పనిమనిషి, కామమ్మ చేస్తున్నా సాయానికి అనురాధ కావాలి.

అనురాధ వెళ్ళకుండానే కూర్చుంది.

ఆమెకి తల్లి గుర్తుకు వచ్చింది. తల్లి చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. అంతే లేచి కళ్ళానికి వెళ్ళింది. ఎండ నెత్తికొచ్చాక ఇంటికొచ్చింది. అన్నం తినగానే ఆవలింతలొచ్చి పడుకుంది. అంతలోనే మెలుకువ వచ్చి ముఖం కడుక్కుని ఊరికి బయల్దేరడానికి సిద్ధమయింది.

"అప్పుడే?... ఎగరబోతలయిపోని..." కామమ్మ అంది.

"ఈ ఏడు నేను టెన్త్ పబ్లిక్ పరీక్షలు..." చెప్పింది అనురాధ.

"పరీక్షలు ఏటా వున్నివే..." కామమ్మ మాట.

"బాగా చదివి రాయకపోతే ఏటా నేను ఆ క్లాసులోనే వుంటాను..." అనురాధ మాట పూర్తికాలేదు కామమ్మ అంది.

"మీయమ్మతో జగడమాడి నిన్ను తీసుకొచ్చినాను. ఎందుకు పనికొచ్చింది? మళ్ళీ నీతో జగడమాడ్డానికి కాపోతే..."

"పంపించియ్యే.. తూమడో దామడో ఇచ్చుకుంతే ఎవులు పనులుకి రారు? దాని మొండితనం తెలుసునుకదా?" అన్నాడు తాత.

కామమ్మ మారు మాటాడ లేదు. అనురాధ కొద్దిసేపు ఆగి వస్తానని చెప్పి బయలుదేరింది.

ఎందుకో ఇన్నాళ్ళంత అందంగా తాతగారి ఊరు కనిపించలేదు. అనురాధ కళ్ళకి. చిన్నప్పుడు 'ఎప్పుడుకి తాతగారి ఇంటికి పారిపోదామా' అనిపించేది. ఇప్పుడు తాతగారి ఇల్లు తలచుకుంటే భయం. అప్పుడు సెలవులకు మాత్రమే వెళ్ళేది. ఇప్పుడు సెలవు పెట్టుకు వెళ్తోంది. అప్పుడు పండగలకి సంబరాలకి సంతలకీ కబురొస్తే- ఇప్పుడు కోతలకి వరిమోతలకీ గాబుతీతలకి ఎగరబోతలకీ కబురొస్తుంది.

తన అవసరమేమిటో అనురాధ గుర్తించింది. తను పెద్దదికావడం. అంతకు మించి ఆడపిల్ల కావడం. అంతకు మించి మనవరాలు కన్నా "కాబోయే కోడలు కావడం. అంచేత అమ్మతో పోట్లాడే హక్కు వచ్చింది. అమ్మకూడా వెళ్ళమంటుంది. చెప్పిన పనులన్నీ ఎదురు చెప్పకుండా చెయ్యమంటుంది.

' కోడరికం ' నేర్చుకోమంటుంది !

ఇంకా - మనం లేనివాళ్ళమంటుంది. ఎంత కన్న వాళ్ళయినా కలవారు కనుక లేనివాళ్ళు ఎలాగ వుండాలో అలాగ వుండమంటుంది. అందువల్ల సంబంధం కాపాడుకోగలమని కూడా అంటుంది.

అనురాధ ఆ సాయంత్రానికే బస్సుదిగి ఇల్లు చేరింది.

కూతురు వెళ్ళిన వారం రోజుల కబుర్లు అడిగి తెలుసుకుంది సరస్వతమ్మ. అంతటితో ఆమె సంతృప్తి చెందలేకపోయింది. తనకి కావలసింది మటుకు దొరకలేదు. అందుకే ' ఇంకేటన్నారు... ఇంకేటన్నారు ?.. " ప్రశ్నించిన ప్రశ్నే పదే.. పదే..

బియ్యం, పప్పులగురించనుకొని " లేదేమివ్వలేదు.. " అంది.

" అది కాదు మంచి మూర్తాలున్నాయనీసి.." నసిగింది సరస్వతమ్మ.

" ఆలకా ఊసే లేదు .. " అనురాధ సమాధానంతో సరస్వతమ్మ చప్పబడిపోయింది. ఎందుకో ఆమె మనసు కీడు శంకిస్తోంది.

రెండ్రోజులు తిరిగాయి.

ఆ మర్నాడు సరస్వతమ్మ అంగటి నుండి వస్తూనే అనురాధ అడిగినా సమాధానమివ్వకుండా ' ఇంటికాడ జాగర్త'ని కన్నవారి ఊరు బయలు దేరింది.

పొద్దుగూకే వేళకు సరస్వతమ్మ తిరిగివచ్చింది.

అనురాధ తల్లి ముఖం చూసి ఆశ్చర్యపోతూ " ఏటైందమ్మా... ఏటయిందే ?" కుదిపింది. సరస్వతమ్మ సమాధానమివ్వకుండానే అనురాధ ముఖంలోకి ఒక్కక్షణం చూసి 'నా ఆశ తీస్సినారు..' అంటూ భోరుమని ఏడ్చింది. తల్లిని సముదాయించడం అనురాధ వల్ల కాలేదు. ఇరుగు పోరుగు వచ్చి చేరారు.

చాలాసేపటికి విషయం అర్థమయింది.

ఆనందుకి వైశాఖం తిరక్కముందే పెళ్ళట. అనురాధతో కాదట. అయినింటి అమ్మాయితోనట. అయిదెకరాల మాగాణట. మరో మూడెకరాల మావిడి తోటట. తొమ్మిది తులాల బంగారంతో తూగుటుయ్యాల పడుతున్నారట. అందుకే అటువేపు మొగ్గిపోయినారట.

" .. మా బతుకులు అంతపాటి ఇలువ సెయ్యలేదు. మామెక్కడ తూగ్గలము ? " గళం దుఃఖంతో నిండిన సరస్వతమ్మ ఏడుపు ఆపి అంది.

అయినా సరస్వతమ్మ తల్లితోనూ తమ్ముడితోనూ పోట్లాడిందట. ధనలక్ష్మి తలుపుతడుతుంటే కాదనడం తప్పన్నారట.ఎవరకి రుణమో.... మరెవరికి ప్రాప్తమో .. ఎవరికోసమెవరు పుట్టారో ? మనమనుకున్నవన్నీ అవుతాయా ? ' తిరిగి ప్రశ్నించారట. అంతకూ కాదంటే అనురాధకు మంచి సంబంధం చూసి పెడతామన్నారట. ఎకరాసకరా రాసిస్తామన్నారట.

" ఎవడిక్కావాలి ? ఎంతటోలము ఎంతకొచ్చినాము. మీకు

"ఏ మనిసికయినా నోరు తినడానికిస్తే నీకు మాత్రం ఆ బగవంతుడు మాట్లాడడానికి ఇచ్చాడే గుంటకనా..."

అచ్చుమ్మ నవ్వుతూ సేదని నూతిలో వేసింది. ఆమె చూపులు మటుకు అనురాధని చుట్టేసాయి.

"అయితేటి రాదమ్మా రొన్నాలుంతావా, నేకపోతే ఇస్కూలుందని గాని ఇలక్కనిపించి అలగ బయలెల్లిపోతావా?" వేసిన సేద తియ్యకుండానే అంది అచ్చుమ్మ.

"లేదే... ఇక్కడే కాపురముండి నీలాగ ముసిలయిపోతాను..." అనురాధ ముళ్ళగోరింటమొక్క పెండిలో వుంటే పువ్వుల్ని ఏరుతూ సమాధానమిచ్చింది.

అప్పుడే పెరట్లోకి వచ్చిన కామమ్మ అది విని "మా రాదమ్మసలే వసపిట్ట. అవునే అచ్చుమ్మ నీకు మాటలకు దొరికితే ఇంకేటుంది?కాటికెళ్ళిన దాక కబుర్లాడుతు ఇక్కడే కూచుండిపోతానంటావ్,...సరిపోయిందే.." తెచ్చిన తడి బట్టవిప్పి పెండిమీద ఆరబెట్టింది.

అచ్చుమ్మ కామమ్మ మాటలు పట్టించుకోకుండా అనురాధతో అంది. "ఇయాలెలిపోతావ్, రేపెక్కడికెలిపోతావ్? రెండచ్చింతలు పడిపోని... అవి పడిపోతే కాపురమిక్కడే. అది ఎత్తు బెట్టేదమిక్కడే. ఇంకేటుంది కడాకి నాలాగ ముసిలయిపోడమూ ఇక్కడే.."

"తెల్లారే అన్నం ముద్ద చేసినానని మాయమ్మమ్మ రండచ్చింతలు ఏస్సింది" నవ్వుతూ సమాధానమిచ్చింది అనురాధ.

ఆ మాటకు అచ్చుమ్మ తన డొక్కి పళ్ళు బయటపెట్టిమరీ నవ్వింది.

" సేనలేయేఁ! ... నందకూలిపోగలదు" మళ్ళీ అనురాధ అంది.

అచ్చుమ్మ సేదని తీసి నుయ్యి నంద మీద పెట్టింది.

"అనమ్మా కామమ్మా! నీ కొడుక్కి తొందర లేకపోతే నీకు లేదే? ఇప్పుడది మనవరాలుగా వచ్చీపోతంది. కోడల్ని సేసానవనుకో.. ఈలమ్మతోటి ఇనక జగడముండదు. ఉమ్మిరి పనులప్పుడొచ్చి తీసుకెలిపోతన్నారని మాటుండదు. సెప్పకేంరొండు పప్పుమెతుకులెట్టిస్తే నాకింక ఈ బూమ్మీద పనుండదు. ఏటంతావ్?" అచ్చుమ్మ తన అడ్డుగుండార ఎగేసుకుంది.

"మాయమ్మమ్మ ఏటంతాది? అవతల ముసిలోడు గొంతుకెండిపోయి సవ్వగలడు. ముందల నీళ్ళెత్తి కెళ్ళ మంటాది..." అనురాధ మాటకు అచ్చుమ్మ ముచ్చటగా 'ముండపాప'అని తిట్టింది.

"అమ్మాఁ... " ఇంట్లోంచి పిలుపు.

"రాయే..రాయే రాదమ్మా. మీ మామవతల పిలుస్తండు. ఆడికి అన్నం పెడుదువుగానిరా , మీ తాత కళ్ళానున్నాడు నీ నెల్లి కూడెడతాను. అవతల ఎండెక్కిపోతంది.రా బేగిరా.." పిలుస్తూ కామమ్మ గబగబా రండడుగులు వేసి ఆగి 'అచ్చుమ్మ వస్తానుండే' అని ఇంట్లోకి దూరింది.

అనురాధ ఏరిన పువ్వుల్ని పయ్యాడ చెంగులో వేసుకుని ఇంట్లోకి దూరుతూ అచ్చుమ్మ వంక చూసింది.

"మీ మామకట ఏటో వడ్డించే.. ఎళ్ళే.." కళ్ళతో ఎకసక్కెం చేసింది అచ్చుమ్మ.

"ఛీ..' సిగ్గువున్నట్టో లేనట్టో అచ్చుమ్మకు అర్ధం కాలేదు కాని అనురాధ ఇంట్లోకి నడిచే సరికే కంచం ముందు కూర్చున్నాడు ఆనందు.

"ఆడికి ఆలిస్సివయిపోతాది అన్నం పెట్టేమి.." కామమ్మ అనేసి తను కళ్లానికి వెళ్ళడానికి కావలసిన సామానులు సజ్జు చేసుకుంటోంది.

అనురాధ పయ్యాడ చెంగులోని పువ్వుల్ని పళ్ళేరంలో వేసి తరువాత ఆనందుకి అన్నం వడ్డించింది.

"అన్నమేమిటింత మెత్తగా వుంది?"

ఆ మాటతో అనురాధ తలెత్తి చూడలేదు. కాలిన తన లేత చేతులవంక చూసుకుంది. ఎర్రని గాయాల మీద నల్లని మసి మందుపూసినట్టుగా వుంది. ఆ అరచేతిని ఊదుకుందామని బుగ్గల్లో గాలిని పట్టిందేగాని ఊదుకోలేదు.

"వంటావార్పు రాకపోతే... చేతకాకపోతే రేపు నన్నేం సుఖపెడతావు? ఇలా అయితే నేనే నీకు వండి పెట్టాలి. అప్పుడు నువ్వే నాకు మొగుడివి..."

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

కంచంలోని అన్నాన్ని అసహ్యంగా కలుపుతూ ఓ ముద్దని గొంతులోవేసుకొని గుటుక్కుమని మింగాడు. చేదు మింగినట్టు కళ్ళు మూసుకున్నాడు.

"ఇది అన్నమేనా?" ఆనందు అడిగాడు.

"పరమాన్నం... కొద్దిగ బెల్లమేస్తే..."

అనురాధ మాటకు వస్తున్న నవ్వుని ఆపుకుని "నిన్నెందుకు పంపించిందే మా అక్క..." అడిగాడు ఆనందు.

"మీయమ్మే నన్ను పంపించమని పోరితే..." అని, లేకపోతే తనకు రావలసిన అవసరంలేదన్నట్టుగా ముఖం పెటింది అనురాధ.

"కోడలివని..." వెక్కిరింతగా అన్నాడు ఆనందు.

"పో మామయ్యా నిన్నెవడు చేసుకుంటాడు..." అనురాధకు జంకులేదు.

"ఏటే గుంటకానా , పెద్దమాటలొస్తున్నాయి. కూతుర్ని కని కన్నోరింటికి కోడల్ని సేసి , ఆలమ్మకే ఈరకత్తె అవుదుమనీసి పుట్టగానే పేర్లెట్టేసిందే మీ యమ్మ..." ఎప్పుడొచ్చి ఈ మాటలన్నీ వింటోందో, అచ్చుమ్మ పెరటి దువ్వారం దగ్గరే వుండి అంది.

"ఆలిద్దరికెప్పుడూ వున్నిదే. అది చిన్నగుంట. దాని మాట తీరవే అంత. లేకపోతే ఇది పుడితే ఊరంతా ఆనందుకి పెళ్ళాం పుట్టిందన్నారు. దానిపేరు అనురాదనీసి దానికి తెసుసేమో గాని ఊర్లోని ఎవర్నడిగినా ఆనిగాడి పెళ్ళమేనంటారు. ఆ సంగతి దానికీ తెలుసు గాని టెక్కు.. సర్లేగాని నీను కళ్ళాని కెళ్ళాల..." అంది కామమ్మ బయర్దేరుతూ.

"మూడు ముళ్ళు పడిపోతే మూతిమూసుకుంతాది. కర్రవంపు పొయ్యి తీరుస్తుందని... అప్పుడుంది.." అచ్చుమ్మ మాట.

ఎందుకో అనురాధ మూగగా వుండిపోయింది.

కామమ్మ కళ్ళానికి వెళ్ళిపోయింది. ముసిలోడు పిలుపుకొస్తే అచ్చుమ్మ వెళ్ళిపోయింది. ఆనందు తిని త్రేన్చి లేచాడు.

ఆనందు కడుక్కున్న చేతిని చనువుగా అనురాధ వీపుకు రాసి తుడుస్తూ "ఇలాగయితే నేన్నీకు పనికి రాను. మంచి వంటొచ్చిన మగాణ్ని వెతుక్కోవాలి మా అక్క..." అని బుగ్గ గిల్లాడు.

అనురాధ చలించలేదు.

ఆనందు వీధిలోకి వెళ్ళిపోయాడు.

ఎంగిలి కంచాల్ని కడిగి, కంబారి వస్తే పశువుల కుడితి మరిగించి అందిచ్చి- నడుంలాగి కూర్చుంది అనురాధ.

ఇంతలో కళ్ళానికి రమ్మని కబురు. వారం రోజులయిన పేదవుండిపోయింది, పనిమనిషి, కామమ్మ చేస్తున్నా సాయానికి అనురాధ కావాలి.

అనురాధ వెళ్ళకుండానే కూర్చుంది.

ఆమెకి తల్లి గుర్తుకు వచ్చింది. తల్లి చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. అంతే లేచి కళ్ళానికి వెళ్ళింది. ఎండ నెత్తికొచ్చాక ఇంటికొచ్చింది. అన్నం తినగానే ఆవలింతలొచ్చి పడుకుంది. అంతలోనే మెలుకువ వచ్చి ముఖం కడుక్కుని ఊరికి బయల్దేరడానికి సిద్ధమయింది.

"అప్పుడే?... ఎగరబోతలయిపోని..." కామమ్మ అంది.

"ఈ ఏడు నేను టెన్త్ పబ్లిక్ పరీక్షలు..." చెప్పింది అనురాధ.

"పరీక్షలు ఏటా వున్నివే..." కామమ్మ మాట.

"బాగా చదివి రాయకపోతే ఏటా నేను ఆ క్లాసులోనే వుంటాను..." అనురాధ మాట పూర్తికాలేదు కామమ్మ అంది.

"మీయమ్మతో జగడమాడి నిన్ను తీసుకొచ్చినాను. ఎందుకు పనికొచ్చింది? మళ్ళీ నీతో జగడమాడ్డానికి కాపోతే..."

"పంపించియ్యే.. తూమడో దామడో ఇచ్చుకుంతే ఎవులు పనులుకి రారు? దాని మొండితనం తెలుసునుకదా?" అన్నాడు తాత.

కామమ్మ మారు మాటాడ లేదు. అనురాధ కొద్దిసేపు ఆగి వస్తానని చెప్పి బయలుదేరింది.

ఎందుకో ఇన్నాళ్ళంత అందంగా తాతగారి ఊరు కనిపించలేదు. అనురాధ కళ్ళకి. చిన్నప్పుడు 'ఎప్పుడుకి తాతగారి ఇంటికి పారిపోదామా' అనిపించేది. ఇప్పుడు తాతగారి ఇల్లు తలచుకుంటే భయం. అప్పుడు సెలవులకు మాత్రమే వెళ్ళేది. ఇప్పుడు సెలవు పెట్టుకు వెళ్తోంది. అప్పుడు పండగలకి సంబరాలకి సంతలకీ కబురొస్తే- ఇప్పుడు కోతలకి వరిమోతలకీ గాబుతీతలకి ఎగరబోతలకీ కబురొస్తుంది.

తన అవసరమేమిటో అనురాధ గుర్తించింది. తను పెద్దదికావడం. అంతకు మించి ఆడపిల్ల కావడం. అంతకు మించి మనవరాలు కన్నా "కాబోయే కోడలు కావడం. అంచేత అమ్మతో పోట్లాడే హక్కు వచ్చింది. అమ్మకూడా వెళ్ళమంటుంది. చెప్పిన పనులన్నీ ఎదురు చెప్పకుండా చెయ్యమంటుంది.

'కోడరికం ' నేర్చుకోమంటుంది !

ఇంకా - మనం లేనివాళ్ళమంటుంది. ఎంత కన్న వాళ్ళయినా కలవారు కనుక లేనివాళ్ళు ఎలాగ వుండాలో అలాగ వుండమంటుంది. అందువల్ల సంబంధం కాపాడుకోగలమని కూడా అంటుంది.

అనురాధ ఆ సాయంత్రానికే బస్సుదిగి ఇల్లు చేరింది.

కూతురు వెళ్ళిన వారం రోజుల కబుర్లు అడిగి తెలుసుకుంది సరస్వతమ్మ. అంతటితో ఆమె సంతృప్తి చెందలేకపోయింది. తనకి కావలసింది మటుకు దొరకలేదు. అందుకే 'ఇంకేటన్నారు... ఇంకేటన్నారు ?.. " ప్రశ్నించిన ప్రశ్నే పదే.. పదే..

బియ్యం, పప్పులగురించనుకొని " లేదేమివ్వలేదు.. " అంది.

" అది కాదు మంచి మూర్తాలున్నాయనీసి.." నసిగింది సరస్వతమ్మ.


" ఆలకా ఊసే లేదు .. " అనురాధ సమాధానంతో సరస్వతమ్మ చప్పబడిపోయింది. ఎందుకో ఆమె మనసు కీడు శంకిస్తోంది.

రెండ్రోజులు తిరిగాయి.

ఆ మర్నాడు సరస్వతమ్మ అంగటి నుండి వస్తూనే అనురాధ అడిగినా సమాధానమివ్వకుండా 'ఇంటికాడ జాగర్త'ని కన్నవారి ఊరు బయలు దేరింది.

పొద్దుగూకే వేళకు సరస్వతమ్మ తిరిగివచ్చింది.

## అప్పటికీ... ఇప్పటికీ ఎంతో తేడా



" మా రోజుల్లో నటనంటే శారీరక కష్టం. ఫైట్స్, మల్లయుద్ధాలు, గుర్రాలపై యుద్ధాలు ఇలా వుండేవి.ఇప్పుడంతా ఆధునికం.చాకులాంటి కుర్రాళ్ళు తుపాకులతో ఫట్‌ఫట్‌లాడించేస్తున్నారు.ట్రిక్‌ఫోటోగ్రఫీ సగం పనిచేసేస్తోంది.ఇప్పుడు ఫైట్స్‌లో శ్రమ తక్కువ."అని మాజీ మల్లయుద్ధ వీరుడు,సినిమానటుడు దారాసింగ్ అప్పటిఇప్పటి సినిమాలను విశ్లేషిస్తున్నాడు. ఆరోజుల్లో స్టంట్‌మాన్‌లకు సరైన రక్షణవుండేది కాదట.ఒక సినిమా షూటింగ్‌లో స్టంట్‌మాస్టర్ గుర్రం మీదనుంచి పడితే షూటింగ్ పేకప్ చెప్పిన తర్వాతనే ఆసుపత్రికి తీసుకెళ్ళారట.పాపమాస్టంట్ మాస్టర్ దారిమధ్యలోనే చనిపోయాడట.ఇప్పుడలాంటి పరిస్థితులు లేవంటాడు దారాసింగ్.అన్నట్టు ఈరియల్ హీరో 'జంగ్లీ' సినిమాలో ప్రేమిస్తున్నానంటూ తనవెంటపడే కథానాయికను సన్నివేశపరంగా తోసేయాల్సివచ్చింది.కథానాయిక కుమ్‌కుమ్‌ను దారాసింగ్‌గారు నిజంగానే తోసేశారు.ఆమె తలకు పెద్దగాయమయింది.ఎంతో కలత చెందిన దారాసింగ్‌గారు అప్పటినుంచి సినిమాలో జీవంచటం మానేసి నటించటం నేర్చుకున్నారట.

ళ్ళకు- వదిన... పాతవరసలు. కొత్త సంబంధాలు.

అనురాధ ముఖం తుడుచుకొని ఇంట్లోకి వచ్చింది.

సరస్వతమ్మ రవికెదురుగా గౌరవంగా నిలబడివుంది.

"రాదమ్మా" పిలిచింది.

అనురాధ తల్లిని చేరింది.

"...బాబూ! లంగా వోణీ మీ కిష్టం గావాల, దీనికేమో ఆ బట్టల్లో ఒళ్ళు బయలని సిగ్గు. అందులోట కాలేజీ పిల్లలందరూ పంజాబీ డ్రస్సులే. ఒళ్ళు నిండా వుంతాదనీసి. నీకు సెప్పకేంగాని పెళ్ళి సూపులప్పుడు సాంప్రదాయంగ వుంటాదనీసి లంగా వోణీ ఏసే తీరాలంటే ఏసుకుంది గాని మాకచ్చా పెట్టీసింది..." అంటూ అనురాధ బట్టలమీది దుమ్ముని చేతితో సున్నితంగా దులుపుతూ "లంగా వోణీ ఏసుకో ఎళ్ళు.." సరస్వతమ్మ నోటితోనూ కళ్ళతోనూ చెప్పింది.

"ఇతగాడి మాటలు అమ్మగాని విందా? లేకపోతే లంగా వోణీ వెయ్యించండి' అని అడిగేసాడా కొంపతీసి.." అనుమాన పడుతూ కదలకుండా అలాగే వుండి పోయింది అనురాధ.

రవి కంట పడకుండా అనురాధని చూస్తూ కళ్ళెగ్రజేసింది సరస్వతమ్మ.

అనురాధ అక్కడ్నుంచి వెనుక గదిలోకి వెళ్ళి లంగా వాణీలోకి మారింది. మళ్ళీ గది బయటకు వచ్చే సరికి సరస్వతమ్మ లేదు. రవి ఒక్కడే వున్నాడు. ఏదో నోరు విప్పబోయాడు. అనురాధ అది గమనించి వంటగది వేపు తల్లి దగ్గరికి వెళ్ళింది.

"బావకి టీ ఇచ్చీసిరా?" సరస్వతమ్మ అనురాధ ముఖం చూడకుండానే అంది.

అనురాధకు ఏదో మాట్లాడాలని వున్నా అది సమయం కాదని టీ పట్టుకు వెళ్ళి రవికి అందించింది.

రవి టీ అందుకొని చప్పుడు వినేలా చప్పరించాడు.

"నీ పట్టూ రవికల విధియ తదియవైనం చూసాలే'- అని పాటలో అన్నట్టు ఈ డ్రెస్సులో బిగువూ తగువూ తెలుస్తుంది.." నవ్వుతూ మళ్ళీ టీని చప్పరించాడు రవి.

కొద్ది క్షణాలు గడిచాయి.

అక్కడ వుండబుద్ధి వెయ్యకపోయినా అక్కడే వుండమన్న తల్లి సౌంజ్ఞలు గుర్తుకొచ్చి అలానే నిలబడింది అనురాధ.

అప్పుడు సరస్వతమ్మ వచ్చి తాగిన గ్లాసు తీసుకెళ్ళబోయింది.

"తను తీస్తుందిలే మీకెందుకు శ్రమ?..అత్తా నేనున్న ఈ నాల్రోజులూ... ఇలా లంగావోణీ లోనే వుండాలత్తా.. అనురాధకు అమురుతుంది. నువ్వే చెప్పు.." రవి మాట.

"నీ మాటొకటీ నీమాటొకటా... నువ్వెలాగ సెప్తే అలాగే ఇంటాది..." అని వెళ్ళబోతూ ఆగి ".. ఇన్నావా బావ సెప్పినట్టే.. రోజూ ఏస్కో" కూతురికి చెప్పి సరస్వతమ్మ వంట గదిలోకి వెళ్ళిపోయింది.

"బోరు కొడుతోంది... పద ఫస్టు షో సినిమాకి వెళ్దాం. మీ అమ్మకి చెప్పేసిరా.." రవి చనువుకి విస్తుపోతూనే అనురాధ వంటగదిలో దూరి తల్లికి చెప్పింది.

సరస్వతమ్మ ఏదో జ్ఞాపకానికొచ్చినట్టు ఒక్కక్షణమాగి..." అయితే..ఎళ్ళు.." అంది. ఈసారి అనురాధ మరింత ఆశ్చర్యపోయింది.

'అమ్మా'అని మాత్రమే అనగలిగింది. సంబంధం ఖాయం' అని అనుకొనందుకు రెండు దఫాలు వచ్చి వెళ్ళినందుకే ఇంత...- ఆలోచనలు పూర్తి కాలేదు.

"బేగి ఎళ్ళు.. ఆ బాబు వచ్చీగల్లు.." సరస్వతమ్మ గ్రైనం విప్పబోయింది.

"నా కిష్టంలేదు... నేను వెళ్ళను.." అనురాధ మాట.

అప్పుడే వచ్చిన మీనాక్షత్త, అనసూయ పిన్ని గుసగుసల్తోనే విషయమంతా తెలుసుకొన్నారు.

"నువ్వు పాతకాలం పిల్లవి. ఈ కాలం కుర్రోళ్ళు పెళ్ళికి ముందు కలిసి తిరగడం మామూలే. అలాగయితేనే ఒకరికొకరు అర్ధమవుతారు. రానంటే ముసల్దాని వనుకుంటాడు.."నవ్వుతూ అదేం పెద్ద విషయం కానట్టుగ అంది అనుసూయ పిన్ని.

"పెళ్ళికి ముందే తీసికెళ్తాడు.పెళ్ళయ్యాక నువ్వు తీసుకెళ్ళమన్నా తీరిక లేదంటాడు..." కళ్ళతోనే కొంటెగా చూస్తూ అంది మీనాక్షత్త.

సరస్వతమ్మ ముఖంలో నవ్వూ లేదు. ఏడుపూ లేదు. ఏదో ఆలోచనలో పడినట్టుంది.

"అత్తా.. అనురాధేది?, సినిమాకు టైమవుతోంది.. పంపించు.." అవతలి గదిలోంచి రవి గొంతు.

"పిలుస్తండు ఎల్లమ్మా.." కూతురు చేతిలో డబ్బులు పెట్టింది సరస్వతమ్మ.

" ఈ వయసులో చిక్కితే రక్తం తుళ్ళి నట్టు... మగోడు మీటకాయేస్తే గెంతెగిరెల్లిపోవాలి" మీనాక్షత్త మోటుగా అనురాధని తోసింది.

"బాబూ జాగర్త.." అమ్మలక్కల నవ్వులు.

కన్నేసిలాగుతున్న మేకపిల్లలా రవి వెంట సినిమాకి నడిచింది అనురాధ.

సినిమా తెరమీద మసక మసకగా ఆమె కన్నీటిపొర!

*** *** ***

"ముందుటేడాది ఆల తాత చచ్చిపోయాడు. మూర్తం ముందుక్కి పెట్టు కుందుమన్నారు. మరీయాడాది ఆల ముసిలమ్మగానిచచ్చి పోతానందేటి ? మూర్తం.. అనరు..తీర్తం అనరు..."

అనసూయ పిన్ని అక్కరకు రాని మాట అనకపోయినా నిష్టూరమాడుతున్నట్టే తోచింది సరస్వతమ్మతకి.

"కుర్రోడు ఉద్యోగం రానీ అంటన్నాడు,మొన్నటి పాలి వచ్చినపుడు మాటల్ల పెట్టి అడిగినాను కాదా ?" మీనాక్షత్త అంది.

సరస్వతమ్మ,అనురాధ ఇద్దరూ నోరు విప్పకుండా కూర్చున్నారు.

"రేపు ఉజ్జోగమొస్తే ఇప్పుడిస్తామన్న కట్నంకే చేసుకుంటాడంటే నాకు నమ్మకంలేదు. ఎంతమందిని చూడలేదు ?" అని ప్రశ్నించిన అనసూయపిన్ని తన జుట్టుకు చూపి 'ఇంతమందిని చూసాను' అంది.



"తొందరగా మూడుముళ్ళు పడిస్తే సరి..." మీనాక్షత్త సలహాపూర్తి కాలేదు, ఏదో ఆలోచిస్తూ నిట్టూర్పు వదిలిన సరస్వతమ్మ "..మంచి కుటమామనే అందరూ అంటన్నారు. ఆల పెద్దలు ఇచ్చిన మాట తప్పిపోరు " అని అనడంలో సమాధానమిచ్చినట్టుగా కాక తనకు తనే సర్ది చెప్పుకుంటున్నట్టుగా అంది.

"పెద్దలు మాటతప్పకపోతే సరి, పిల్లడు ఎలగంతే అలగ పిల్లా వింటంది. వచ్చినప్పుడల్లా మీకు కలిగింది పెడతన్నారు. తక్కువ చెయ్యలేదు.." అనసూయపిన్ని మాట.

"అవును మరి .. పెళ్ళి ఇంకా కాకపోయినా అల్లుడని లోకరివాజు ప్రకారం పండగంటె పబ్బమంటె పిలుపు చేస్తున్నారు. అచ్చటా ముచ్చటా తీరస్తన్నరు. ఇంకా లోటు ఏటని వుంది ?" మీనాక్షత్త మాట.

ఆ రెండు మాటలతో సరస్వతమ్మ గుండె దిటవు చేసుకుంది.

"మగమనషులు తిల్లుకెలుపొస్తారు.." అంటూ కూర్చున్న చోటునుండి లేచింది అనసూయపిన్ని.

"నీనూ పొయ్యిమీద పప్పు పెట్టీసి వచ్చినాను..." అనుసరించింది మీనాక్షత్త.

అనసూయ పిన్ని,మీనాక్షత్త వెళ్ళిపోయాక అనురాధ క్లాసు పుస్తకాలు తీసింది.చదువుదామనుకున్నా బుర్ర కెక్కడంలేదు. అసలీ పెళ్ళిళ్ళు అన్న దగ్గర్నుంచి చదువుపట్ల శ్రద్ధ తగ్గుతున్నట్టు అనుమానంగానే వుంది. అమ్మ గుండెమీది పెళ్ళి భారం ఆమెకే కాక తనకూ కొంతవున్నట్టుగానే తోచింది అనురాధకి.

"అమ్మ..పేలు సూడుమీ.." సరస్వతమ్మ మాటతో కూతురు పుస్తకాల్ని పడేసి తల్లి తలమీద చేతులు వేసింది.

అంతలోనే ఏదో గుర్తుకువచ్చినట్టు "వుండమ్మా ..తర్త సూతువు .." అని లేచి నిబడి సిగ ముడుచుకుంది.ఇంట్లోకి బయటికి రెండుమూడుసార్లు తిరిగింది. అనురాధకు అర్థంకాక 'అమ్మాఁ..' అంది.

"నువ్వింట్లుండు.." సరస్వతమ్మ వీధిలోకి నడిచింది. పంతులు దగ్గరకు వెళ్ళి మంచి ముహూర్తాలు ఎప్పుడెప్పుడున్నాయో తెలుసుకుంది. పద్దుకు పెట్టడానికి వున్న వస్తువులు ఏమేమున్నాయో చూసుకొని కోమిటి ధర్మరాజు ఇంటికి వెళ్ళింది.ఏది తేలకుండా ఎందుకన్నాడు ధర్మరాజు. ఎటూ తేల్చుకోలేక పట్టుకెళ్ళిన వస్తువులు పట్టుకొని ఇంటికి వచ్చేసరికి రవి వచ్చివున్నాడు.

సరస్వతమ్మ కుశలమడిగిన కొద్దిసేపటి తర్వాత అసలు విషయానికొచ్చాడు రవి.

"మిలటరీ టెస్టులకి వైజాగెళ్ళాలి..." అని ఆగి "... సెటక్టు కావడం కష్టమే. అక్కడ మా పెదనాన్న కొడుకున్నాడు.. అంయిదువేలో పదివేలో కడితే అవుతుంది. మా నాన్న అత్తదగ్గరికి వెళ్ళమంటే .." వచ్చినట్టు చెప్పాడు రవి.

"మిలటరీయా ?.." అనురాధ విస్తుపోతూవుంది.

సరస్వతమ్మ ఆశ్చర్యపోలేదు. ఆలోచనలో పడింది. ఇంతవరకూ పడ్డ ఆలోచనలకు రవి దారిచూపినట్టయి ధర్మరాజు ఇంటిదారి పట్టింది. తన కన్నవారు తనకు పెట్టిన నాను పట్టిడి తనకా పెట్టి అయిదువేల రూపాయలు పట్టుకొచ్చింది.

"బాబు.. నువ్వెళ్ళిన పని అవ్వాల. నీ సుకమంటే అది నా కూతురు సుకం.గాని డబ్బిస్తన్నాను.. నమ్మకం లేక అనుకోగలవు.. కాదు గాని ఆడపిల్ల తల్లిని. పెళ్ళి ఎంత బేగి అయిపోతే అంత బేగి నా గుండె బరువు తీరిపోతాది. ఏదేమయినా పెదానం 'అయిపోతే నాకు ఒక రవ్వ బొత్తగా వుంటాది..." డబ్బు చేతిలో పెట్టి మనసులో మాట చెప్పింది సరస్వతమ్మ.

పక్కనేవున్న అనసూయ పిన్ని అందుకొని 'అవును బాబు బొట్టుపెట్టిస్తే మీ పిల్లయిపోతుంది.." అంది.

"మరేటి నిజమే బాబు.. నువ్వు మీ నాన్నకి చెప్పు .. మీయత్తా వచ్చి చెప్పుతాది.." మీనాక్షత్త చెప్పింది.

రవి అలాగే నన్నట్టు తల ఊపాడు.

అక్కడికో గంట పోయాక రవితో సరస్వతమ్మ పయనమయి,పెద్దలతో మనసులో మాట చెప్పుకొని.. మాట పుచ్చుకొని వచ్చింది. వారం తిరక్కముందే రవి తలిదండ్రులు పెద్దలతో వచ్చి బొట్టుపెట్టి వెళ్ళిపోయారు. చేస్తున్న ప్రయత్నమయిపోయి ఉజ్జోగమొస్తే వెంటనే పెళ్ళి జరిపించేద్దామని పెద్దలు నిర్ణయించారు.

రవి వైజాగ్ వెళ్ళి వచ్చాక అదే నెలలో నాలుగయిద్దపాలు వచ్చి వెళ్ళాడు.

అనురాధ మామయ్య స్థానంలో 'బావ'..కొత్తగా వచ్చిన బావని ఊహించుకుంది.కొత్తకొత్త విషయాలు బోధపడుతున్నకొద్దీ పాత ఊహలంతగా కొత్త ఊహలకు రెక్కలు మొలవడంలేదు.

రవితో సినిమాలు,షికార్లు అయ్యాయి.

సరస్వతమ్మకు ప్రధానమయ్యాక కూడా నిలుస్తుందనుకున్న ధైర్యం నిలవనివ్వడంలేదు. తనకు తెలిసిన ఏయే సంబంధాలు ఎందుకెందుకి ఎవరెవరికి తప్పిపోతున్నాయో తలసుకొని కూతుర్ని పోల్చుకుంది.

రవితో అనురాధ తిరగడం గురించి ఎవరెలాగ అనుకున్నా - చెవులు కొరుకున్నా - అనసూయ పిన్నో,మీనాక్షత్తో "..ప్రధానమయిపోయిందంటే పెళ్ళయిపోయినట్టే ...పసుపు తాడు కట్టడమే కొరవా .." జంకుపోగొట్టినా దేవుడు మీద భారం వేసేది సరస్వతమ్మ.

అవాళ రవి ఇంట్లోవున్నాడు.

అదే రోజు అనురాధ ఫ్రెండ్సంతా వచ్చారు. వాళ్ళని రవికి

( 13 వ పేజీ తరువాయి )

అమ్మోరికి కోడి కోస్తానని మొక్కుకున్నాను. తిరపతి ఎంకటేస్పరుడి దగ్గరకి ఉజ్జోగ మవ్వగానే మొగుడూ పెళ్ళాలు వస్తారని మొక్కుకున్నాను..." సరస్వతమ్మ గోడమీది దేవుడి పటాలకు దండమెట్టింది.

"ఇంత కాలిద్దరికి జరగడమెలాగో సెప్పినావు కావు?" ఎవరో అడిగారు.

"నారు పోసినోడు నీరు పొయ్యడా ఆ బగమంతుడు, అదే దవిరం. అంతకీ కాకపోతే అక్కడ రొన్నాళూ... ఇక్కడ రొన్నాళూ గడిపేస్తారు. మన సేతిలేటుంది?" సరస్వతమ్మ మాటతో అంతరూ తలలూపారు.

ఆ రాత్రి నిద్రపోయే ముందు కళ్ళు తెరచి రవిని తలచుకుంది అనురాధ. అతగాడి రూపాన్ని మనసు నిండా నిలుపుకోకముందే అంతకు ముందు అతగాడు చేసిన చేష్టలు గుర్తుకొచ్చాయి. సినిమాకి వెళ్ళిన రాత్రి భుజం మీద చెయ్యివేసాడు. ఎందుకనో అప్పుడు హాయిగా తోచలేదు. అందుకే చిరాకుగా చూసింది. లేకపోతే అంతటితో ఆగేవాడా ?...

ఎందుకో అప్పటికప్పుడు మీనాక్షత్త , అనసూయ పిన్ని ఇంకా పెళ్ళయిన ఆడవాళ్ళు కళ్లముందు మెదిలారు. వాళ్ళ వాళ్ళ మొగుళ్ళూ మెదిలారు. కావ్యాల్లోనూ.. సినిమాల్లోనూ కనిపించే ప్రేమకి .. ఇళ్లలో కనిపిస్తున్న తీరుకి బేరీజు వేసుకోలేకపోయింది. మొగుళ్ళు బయట పనివాళ్ళయితే - ఆడవాళ్ళు ఆల మగమనుషులకింద, పిల్లల కింద మొత్తం ఇంటి కింద పని మనుషులు..

ఫోటోల్లో తప్ప పోలిక పట్టలేని నాన్నని గుర్తుకు తెచ్చుకోవడానికి ప్రయత్నించింది అనురాధ.వల్లకాలేదు. ఆ స్థానంలో అమ్మ గుర్తుకు వచ్చింది. ఆమె కుదవ బెట్టబోతున్న .. ఇంతకాలం ఆధారమైన భూమి గుర్తుకు వచ్చింది.

అలాగే నిద్రలోకి జారుకుంది అనురాధ.

శోభనం గదికేకాక, ఇంటినీ వంటినీ ఎవరో ఆక్రమించుకున్నట్టు కల వచ్చి ఉలిక్కి పడిలేచి కూర్చుంది.

కల చెదిరిపోయినా - కళ్ళముందు అమ్మ అనాధలా అగుపించింది. కట్నంకోసం అమ్మ వున్న భూమిని అతగాని పేర రాస్తుంది.. ఆ తర్వాత అమ్మ ఏమవుతుంది ? అమ్మ ఏమయినా తాను కోరుకున్నట్టుగా నాకు జరుగుతుందా ?... ఏ ప్రశ్నకూ సమాధానం దొరకలేదు. దాంతో అనురాధకు వెచ్చటి ఊహలు రాలేదు. వేడి నిట్టూర్పులే మిగిలాయి.

తెల్ల వారింది .

పెళ్ళి బట్టలు తీసుకోడానికని రవి వచ్చాడు. అనాసక్తంగానే అనురాధ బయలుదేరింది.

తను సెలక్టు చెయ్యలేకపోయింది. రవే ఇద్దరికీ ఎంపిక చేసాడు.

మగ పెళ్ళివారి బట్టలకయ్యే ఖర్చు ఆడపెళ్ళివారు, ఆడపెళ్ళి వారికయ్యే ఖర్చు మగపెళ్ళివారు భరించాలన్నారు.

సరస్వతమ్మకు బరాయించడం కషమే అయింది.

కాలి చెప్పులనుండి నెత్తి కాలిపోకుండా వుండే గొడుగు దాకా అన్నీ కొనాల్సిరావడంతో కటకటలాడింది సరస్వతమ్మ. ఎన్నోరయిపాయూలు పడి పనులకీ పాకులకీ పోయి చీమలా పోగు చేసిందంతా వరదకు కొట్టుకుపోయినట్టయింది. అనురాధ వాళ్ళ ఆర్భాటాలకు నోరు విప్పబోయినా తల్లి గడ్డాంపట్టుకు బతిమలాడిన సంగతి మరిచిపోలేదు.

అక్కడికి నాల్రోజులు పోయాక పెళ్ళి కార్డులతో వచ్చాడు రవి.

తల్లి తరచి తరచి గుర్తుచేసిన విషయం మరిచిపోకముందే అనురాధని మళ్ళీ గిల్లింది సరస్వతమ్మ.

రవి ముఖం చూసి అనురాధ ఒక్క క్షణం ఆగిపోయింది.

"రాదమ్మా.. నువ్వు పెళ్ళి బట్టలు తీసిన్నాడయినా బాబుకి సెమాపణ సెప్పబోవట.." తాతగారి ఊరు బయల్దేర బోతే జరిగిన గొడవను జ్ఞాపకం పెట్టుకున్నాడింకా అతగాడు. అదే విషయం తల్లి చెప్పడం, అందుకనే ఇప్పుడు గిల్లడం... అందుకనే తల్లి చెప్పినట్టు చేయడానికి సిద్ధపడింది అనురాధ.

"బాగున్నారా... రండి" ఆహ్వానించింది అనురాధ.

సరస్వతమ్మ కూడా కుశలమడిగింది,

రవి ఇంట్లోకి నడచి కుర్చీలో కూర్చొని పెళ్ళి కార్డుల కవరు విప్పబోతూ వుంటే .." అప్పుడు మీకు ఎదురు చెప్పాను . తప్పే క్షమించండి.." తలదించుకొని కంఠస్థం చేసిన వాక్యాలను అప్పజెప్పినట్టు అనీసింది అనురాధ.

సరస్వతమ్మ గుండె గూటపడింది.

కొద్దిసేపు గడిచింది.

"కార్డులు చాలా బాగా వచ్చాయ్.." రవి ఓ కార్డు తీసుకుని అనురాధకు చూపిస్తూ అన్నాడు. చదువు రాక పోయినా వంగిమరీ చూసింది సరస్వతమ్మ.

అనురాధ కార్డు చూస్తూ అలాగే వుండిపోయింది.

పెరట్లో తననెవరో పేరుపెట్టి పిలుస్తుండడంతో సరస్వతమ్మ ఓయంటూ అక్కన్నుంచి వెళ్ళిపోయింది.

కార్డు మీద వేలిని పెట్టి తన పేరును చూపిస్తూ "మీ ఆయన" అన్నాడు రవి.

ఎమ్.రవి, బి.ఏ. ఆ పేరు కింద అనురాధ పేరు వుంది. చదువు లేదు. ఆ విషయమే అడిగింది అనురాధ.

"అచ్చుతప్పు కాదు, నేనే వద్దన్నాను. ఇద్దరం ఒకే చదువు. చూడ్డానికి బాగోదు..." అదో పెద్ద విషయం కానట్టు అన్నాడు రవి.

"ఎవరికి బాగోదు?" ప్రశాంతంగానే అడిగింది అనురాధ.

"ఎవరికంటే,..? ఆc... ఎవరికయినా, అయినా నీది డిగ్రీ కాలేదుగా.." రవి అడిగాడు.

"ఈ ఏడాది పరీక్షలు రాస్తే అవుతుంది.." అనురాధ వెంటనే సమాధానమిచ్చింది.

"..ఇంకెందుకు పెళ్ళయిపోతూవుంటే?.. అయినా నువ్వేం



ఉద్యోగాలు చేయ్యాలా? ఊళ్ళేలాలా? నీ పిచ్చిగాని ఉద్యోగాలు రావు.." రవి మాట.

"మరి నీ కొస్తుందా? నీకూ రాదు.."

"నాకు రాకపోతే మనం అడుక్కుతినాలి" రవి స్వరం హెచ్చింది.

"నాకు ఉద్యోగమొస్తేనో..?" సాధ్యమయినంత నెమ్మదిగానే అంది అనురాధ.

"నీకు రాదు... నే చెప్తున్నాగా..." ధీమాగా అన్నాడు రవి.

" అయితే నీకూ రాదు.. రాదు.." అనురాధ ఊరుకోలేకపోయింది.

దాంతో రవి ముఖంలో మరింత రంగులు మారాయి. ముక్కు పుటాలు అదురుతున్నాయి. తట్టుకోలేనిదేదో ఎదురవుతోంది.

"ఛ..ఛ?..నోర్ముయ్యి... మగడికి ఉద్యోగం రాదన్న నిన్నే చూసాను.." దాదాపు అరిచినంత పనిచేసాడు.

"ఇంకా మనం మొగుడూ పెళ్ళాలం కాదు.."

ఆ మాట బాంబుపేల్చినట్టేవుంది, రవికి ఒక్క క్షణం మాట రాలేదు. తన మటే ఆఖరి మాటకావాలని, ఆగిపోతే ఓటమని అనుకొని అన్నాడు.

"రేపు అవుతాం"

"బాబూ పసుపు కలిపి తెచ్చినాను..." అప్పుడే సరస్వతమ్మ వచ్చింది.రావడంతోనే కార్డులందుకొని పసుపు బొట్లు పెట్టింది. పెడుతూ అక్కడే కూర్చుంది.

"అత్తా! అనురాధ చదువు..? " అంటూ అనురాధ కళ్ళలోకి చూసి ఆగిపోయాడు రవి..

" నీ పెళ్ళం.. నీ యిష్టం.. సదివించుకుంతావో మాన్తావో .. నీకెలగనచ్చితే అలగే సెయ్యి. అడిగినోలెవులు?" సరస్వతమ్మ అందో లేదో "అమ్మాc..." అరిచినంతగా అంది అనురాధ.

ఉపద్రవం ముంచుకొచ్చినట్టుగా చూసింది సరస్వతమ్మ.

" నేను చదువుకుంటాను.." అనురాధ చెప్పింది.

"నా కిష్టంలేదు.." వెంటనే అన్నాడు రవి.

"నా చదువు నాయిష్టం" ఆగలేదు అనురాధ.

"నా పెళ్ళాం నాయిష్టం.." తగ్గలేదు రవి.

మాటలు ముదరక ముందే అడ్డుకుంది సరస్వతమ్మ.

"రాదా.. నువ్వు నోర్ముయి... ఎదురుసెప్పకు. మాటకు మాటా జవాబిచ్చీడం గొప్పతనం కాదు. నీకు సదువే కాదు, ఏ కోరికలున్నా ఆర్చింది తీర్చింది పెనిమిటే. పెనిమిటినే బతిమిలాడి సాధించుకోవాలి..."

"డిగ్రీ తరువాత అవసరమైతే పీజీ చేస్తాను.." కసిగా వుంది అనురాధ గొంతు. ఆ స్వరం రవికి అపస్వరంలా తోచింది.

"అలా అయితే నువ్వు నాకక్కర్లేదు.." రవి ముఖం మంటిపెట్టినట్టు ధుమధుమలాడింది.

"థాంక్స్.." అనురాధ చెయ్యి చాచింది.

ఆ చేతిలో పెళ్ళికార్డులన్నీ పెట్టి "పెళ్ళి కాన్సిల్" అన్నాడు రవి.

" బాబూ..." పిడుగుపడ్డట్టు అరిచింది సరస్వతమ్మ. వెళ్ళిపోతున్న రవిచేతుల్ని పట్టుకు ఆపింది.విసిరి కొట్టాడు. గెడ్డం పట్టుకు ప్రాధేయ పడింది. ముఖాన్ని విదుల్చుకున్నాడు. ఆఖరికి కాళ్ళు పట్టుకుంది. కాదని వెళ్ళిపోయాడు రవి.

రవి మాటే ఆ సాయంత్రానికి ఖరారైవచ్చింది.

సంబంధం తప్పిపోయినందుకు సరస్వతమ్మ పిచ్చిపట్టినదాన్లా వూగిపోతూ కూతురు వంటిమీద పిడిగుద్దులు గుద్దింది. ఇరుగూ పొరుగూ ఇచ్చి ఆపారు. ఆగక తలని బొప్పికట్టినట్లు గోడకేసి బాదుకుంది.

అనురాధ తల్లిని చూసి కొయ్యబారిపోయింది.

సరస్వతమ్మ ఏడ్చి ఏడ్చి రవి తలిదండ్రుల దగ్గరికి, పెద్దల దగ్గరికి పరుగుతీసింది.ప్రయోజనం లేకపోయింది. ఎంతమంది నచ్చజెప్పినా కుర్రాడు కాదని మొండికేసాడు.తెలిసి తెలిసి ఇలాంటి సంబంధం తెగించి చేసుకోలేనన్నాడు. తండ్రిలేకపోవడం, తల్లి పెంపకం వల్లే .. ప్రవర్తన లోపం వల్లే... పిల్ల అలా తయారయిందని పెద్దలూ అనేసి చేతులెత్తేసారు. కడకు కట్నం కింద అడ్వాన్సుగా ఇచ్చిన అయిదువేలు ఖర్చయిపోయినట్లు , పెళ్ళి కార్డుల దాక వచ్చి ఆగిపోవడమంత పరువు తక్కువ లేదని తాము నష్టపోయిన లెక్కలు చెప్పారు. బియ్యమిచ్చి గెంజడుక్కున్న దాన్లా వెనుదిరిగింది. నెత్తురు నేలపాలైనట్లు సరస్వతమ్మ నెలలు తిరగబడ్డా తేరుకోలేదు.

అనురాధ తన తప్పేమిటో తడుముకుంది.

వాడు రేపటి భర్తే అయినా, తను ఇవాల్టికే భార్యగా పాత్రని పోషించలేకపోయింది.సినిమా షికారు అతనిష్టమే, ఫ్రెండ్స్ అతనిష్టమే.ఊరయినా వెళ్ళిరావడం అతని అనుమతే! చదువు, చదువు మానెయ్యి' అతని నిర్ణయమే. సకల విషయాలపైనా నిర్ణయాధికారి! రేపటి జీవితపు రాజ్యాంగ కర్త!- ఇలాంటి వెన్నింటినో గుర్తించలేని గుడ్డితనమే- అవిటితనమై అనర్థమైంది' అనుకుంది.

పరిగెత్తగలిగిన మేరకు పరిగెత్తినా ఈ పెళ్ళికీ ముహూర్తాం మించిపోయిందా?' తనకి తనే ప్రశ్నించుకుంది. ఆ ప్రశ్న వేనవేల ప్రకంపనాల్ని కలిగించింది.

గడిచిన జీవితమంతా నిప్పుల పుటమయితే, ఆ నిప్పుల మీద కన్నీటి చుక్కల కళ్ళాపి చల్లిన కమురు వాసన.

*** *** ***

"కడుపేమిటంత ఎత్తుగా వుంది?"

ఆ మాటతో అనురాధ తలెత్తి చూడలేదు. తన పొట్టవంక చూసుకుంది. నిలబడివున్నందు వల్ల ఆమె చూపులు పొట్టమీదుగా నేలను చేరాయి.ఆమెకు ఆమె పాదాలు కనిపించలేదు.

"కడుపెక్కువయితే మగాళ్ళకి హుందాతనం. ఆడవాళ్ళకు అసహ్యంగా వుంటుంది. నువ్వాడదానివే కదా?"

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

సోఫాలో కూర్చొని వెనెక్కి చేరగిలబడివున్న భాస్కరం

అనురాధకు స్పృహ వచ్చింది.

" ఆడి బుఱ్ఱ పేలిపోను.... ఆడి బందం సీరియ్య.. ఆడి జిమ్మబడిపోను..... "

ముసల్ది గుమ్మంలో నిలబడి తిడుతోంది.

అనురాధ తన పొట్టని చూసుకుంది. ఆమె కళ్ళలో నీళ్ళూరాయి. కళ్ళకేదీ స్పష్టంగా అగుపడ్డం లేదు.

మనసుకు మాత్రమేదో మసక మసకగా అగుపిస్తోంది.

***  ***  ***

" గదేమిటింత మత్తుగా వుంది ?"

ఆ మాటతో అనురాధ తలెత్తి చూడలేదు. తన వంక తనే చూసుకుంది. నిలబడి వున్నందువల్లా కళ్ళుదించినందువల్లా ఆమె చూపులు నేరుగా నేలను చేరాయి. ఆమె తన పాదాల్ని, వాటికి పూసుకున్న రంగునూ చూసుకుంది.

" ఇద్దరయితేనే ఇంటికి అందం... ఒక్కరియతే. ఒంటిపిల్లి రాకాసిలాగ వుండలేం. ఇలా... మనమిద్దరమే.. బాగుంది కదా.. ?"

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

కుర్చీలో కూర్చొని రెండు చేతులూ టేబుల్ పైనుంచి ఏదో పుస్తకంలోకి చూస్తున్నాడు భాస్కరం. అతని చూపులు చాలా తీక్షణంగా వున్నాయి. వరుసగా ఆ పుస్తకంలోని పేజీలు తిప్పాడు. చూ డం అయ్యాక తలపైకెత్తి అనరాధవేపు వాంఛగా చూసాడు. అనురాధ ఒక్క క్షణానికి మించి చూపులో చూపు కలపలేకపోయింది.

ఇల్లంతా నిశ్శబ్దం...

నిశ్శబ్దాన్ని చీలుస్తూ భాస్కరం పెద్దగా ఊపిరితీస్తూ నిట్టూర్పువదిలాడు. అనురాధ తను పుట్టిపెరిగిన ఇంట్లోనేవున్నా పరాయి ఇంట్లో వున్నట్టుగా వుంది. అది పరాయి మనిషి ముందు నిల్చున్నందువల్ల కావచ్చు. ఇద్దరూ వుండడంవల్ల కావచ్చు. అందుకేనేమో ఆమె ఇల్లంతా కళ్ళు తిప్పింది.

" అనూ.. "

గక్కురుమంది. ఆమె గుండె వేగంగా కొట్టుకుంది.

" ... రాధా . . "

ఈ సారి పిలుపుతో చెమటలు పట్టేసాయి. రెండడుగులు వెనక్కి వేసింది అనురాధ. ఎంత ధైర్యం తెచ్చుకుందామన్నా చేత కావడంలేదు. మళ్ళీ తలెత్తి భాస్కరం వంక చూసింది. భాస్కరం కన్నార్పకుండా అలాగే చూస్తున్నాడు.

" ఎందుకలా భయపడుతున్నావ్ ?, మీ అమ్మ చెప్పలేదా ? " భాస్కరం అడిగాడు

చెప్పిందన్నట్టుగా తలూపింది అనురాధ.

" మరింకనేం ?, మనం ఎలాగూ కాబోయే మొగుడూ పెళ్ళాలమేకదా?"

ఈ దఫా భాస్కరం అడిగిన ప్రశ్నకు ఔననికాని, కాదని కాని తలూపలేదు అనురాధ. ఆమె మనసు ఆనందుకీ - రవికీ - కళ్ళముందున్న భాస్కరానికి పోలికలు వెతికింది.

" దాహం వేస్తోంది. నీళ్ళు.. మంచి నీళ్ళివ్వు.. " అధికారికంగానే భాస్కరం అడిగాడు. పొడి దగ్గొకటి దగ్గాడు.

అనురాధ పరిగెత్తలేదు. నెమ్మదిగానే వంటగదిలోకి వెళ్ళి గ్లాసుతో నీళ్ళు తెచ్చి, టేబిల్ మీద పెట్టబోయింది. " చేతికివ్వచ్చుగా........ " అంటూనే ఒక చేత్తో గ్లాసందుకొని మరోచేత్తో చెయ్యి పట్టుకున్నాడు భాస్కరం.

పెనుగులాడింది అనురాధ .

రెండుగాజులు విరిగాయి. చెయ్యివదిలేసాడు భాస్కరం. వెనక్కి రెండడుగులు వేసింది.

" పోని ఈ పుస్తకాలు చూడు, నాకేమిటో బోధపడ్డంలేదు.." అన్నాడు భాస్కరం. అనురాధలో చలనం లేదు. భాస్కరమే టేబుల్ మీది పుస్తకాన్ని తీసి ఆమెకి అందివ్వబోయాడు.

అనురాధ ఆ పుస్తకాన్ని విసిరికొట్టింది. నేలపడ్డ పుస్తకం ఫేనుగాలికి ఎవరో తిరగేస్తున్నట్టు పుటలు వాటికవే తిరగబడుతున్నాయి. అందులోని నగ్నమైన బొమ్మల్ని తనవి తీరనట్టు భాస్కరం మెడవంచి చూస్తునేవున్నాడు. అనురాధ అనాసక్కంగా చూసింది.

" ఎన్నిసార్లు చెప్పానిలాంటివి తేవద్దని... " అనురాధ ముఖంలో కోపం.

" ... అది.. అది .. తేవాలనికాదు.. కావాలనికాదు. స్టూడెంట్సు హాస్టల్లో రైడింగ్ చేస్తే దొరికాయి, ఫారెన్ బుక్స్... వాటి వేల్యూ ఇప్పుడు తెలీదు. రేపు పెళ్ళయ్యాక నువ్వే కొనిపెట్టమంటావ్... " నవ్వుతూ పుస్తకాన్ని తీసి టేబుల్ మీదపెట్టాడు.

మళ్ళీ నిశ్శబ్దం...

కొద్దిక్షణాల తర్వాత భాస్కరం నిలుచున్న చోటునుంచి రెండడుగులు ముందకేసి అనురాధని సమీపించాడు. ఆమె భుజం మీద చేతులు వేసి దగ్గరగా లాక్కున్నాడు. మనిషి పెనుగులాడక పోయినా మనసు పెనుగులాడింది. పెనుగులాడిన మనసును తల్లి మాటలేవేవో పెనుగులాడనివ్వకుండా చేసాయి.

" నా కష్టమూ సెవటా ఎన్ని దారపోసైనా నీకు రెండచ్చింత లేస్తాను. నీకు అయ్యలేదు. అమ్మా అయ్యా నీనే. నువ్వొక ఇంటిదానివైతే నాకట్టె సక్కగ కాలిపోతాది. లేదంతే కాలి ఎలాగెలగో బూడిదయిపోయినా నా ఆత్మకి సుకముండదు. ఓలమ్మ రాదా... నువ్వికన ఏనికీ నోరిప్పకు .. ఇప్పితే నన్ను కాల్సుకు తిన్నట్టే.. " ఒట్టేయించుకుంది సరస్వతమ్మ.

అందుకే నోరిప్పికాదనక పోయినా .. ' అమ్మా.. అమ్మా ' కేకేసింది అనురాధ.

అప్పుడు వీధి గుమ్మం తలుపు తెరుచుకుంది.

" ఏం బాబు.." సరస్వతమ్మ గుమ్మం మీదినండే అడిగింది.

" ఏం లేదత్తా పంతులు దగ్గరికి వెళ్ళి వస్తావో రావని నీ కూతురు బెంగ. అంతేకదా అనురాధా " అని అనురాధని అడిగి " నాకు డ్యూటీ సెలవులేదు పనులన్నీ తెముల్చుకు వచ్చెయ్యి.. " భాస్కరం చెప్పాడు

సరస్వతమ్మ ద్వారం దగ్గరికి వచ్చి.. " నా మాటకేం నాయినా, నువ్వు తిను.. అమ్మా బావకి అన్నం పెట్టు.. నువ్వొ తిను... నీను సిటం ఆలిస్సిమయినా పనులు తెముల్చుకొచ్చీనా ? ..."అంటూ తలుపులు చేరవేసింది.

అవతల్నుంచి గడియవేసిన చప్పుడు కూడా !

ఆశ్చర్యంతో వుండిపోయిన అనురాధ ఏదో చెప్పాలనుకున్నా గొంతులోంచి మాట రాలేదు. తను ఏ పరిస్థితుల్లో వున్నానో ఆలోచించుకొనేలోపే భాస్కరం తలుపులకు గడియవేసుకు వచ్చాడు.

" మన ఇరవయ్యకటో శతాబ్దంలోకి దూసుకుపోతున్నాం. నువ్వింకా తొమ్మిదో శతాబ్దంలో తొంగుంటె ఎలాగ ?.. అయినా మనిద్దరం కాబోయే మొగుడూ పెళ్ళాలం.. అంచేత మనల్నెవరూ తప్పుపట్టరు. అందుకే మీ అమ్మకూడా అర్థం చేసుకొని బయటకు వెళ్ళిపోయింది.. " భాస్కరం ఆబగా ఆమెని చుట్టేసాడు.

".. ఆ. అదికాదండి.. ప్లీజ్..." అనురాధ వారించబోయింది.

" ఏదీకాదు... అసలు గతనెలలోనే మనపెళ్ళి జరిగిపోవాల్సి వచ్చింది. నాకు ట్రైనింగు పనులుండడం వల్ల వాయిదా. .. అది కూడా ముహూర్తాలకోసమని ఏకంగా మూడు నెలలు.. తొంభై రోజులే.. అమ్మబాబోయ్ నేనాగలేను.." భాస్కరం గారాలకుపోతూ వున్నాడు.

" నాకు భయమేస్తోంది.. '' అంత కన్నా ఏం చెప్పాలో అనురాధకు తెలియలేదు.

" ఫస్టుటైం భయంగా వుంటుంది. నేచురల్. ఒకసారి భయం తీరిపోతే మరెప్పుడూ భయం దరిదాపులకు రాదు. అయినా కాలేజీ పిల్లవు నీకు చెప్పాలా ?క్లాసుల్లో విన్నవన్నీ కలిసి నువ్వే క్లాసు తీసుకోగలవు.. " భాస్కరం చేతుల్లోకి చీరని లాక్కున్నాడు.

భయంగా చేతులడ్డం పెట్టుకుంది. ఇంతకు ముందు శరీరానికున్న తియ్యటి అనుభూతుల ఊహలు వాస్తవంలో చేదుగా వున్నాయి.

అనురాధ అడ్డు చెప్పబోతే ఆమె పెదాల్ని తన పెదాల్లో మూసి అవకాశమివ్వలేదు.

కొద్దిక్షణాల్లోనే వేడెక్కిన చెమటగాలిని ఫేను చల్లార్చేసింది!

ఆ తర్వాతే అనురాధ ఆలోచనలకు వ్యవధి దొరికింది.

..... ఇలా జరిగిందని అమ్మకు చెప్తే ?..... జరగనీ .. ఎలాగోలా పెళ్ళి జరిగిపోనీ.... ఈ సంబంధమైనా కానీ అనుకుంటుంది. బావ చెప్పినట్టు చేస్తే తప్పేముంది ? వినమంటుంది....

మావయ్య ఆనందు మాట వింది.

బావ కాని రవి బావ మాటా వింది.

కొత్తగా బావైన భాస్కరం మాటావింది.

ఒకసారి ఒకరిమాటవిన్నా... మళ్ళీ మళ్లీ ఇంకొకరిమాట ఇంకెందుకు వినాలి ?... వినాల్సొస్తోంది ?

- చెప్పినట్లు విని మన్ననలు పొంది మనవు దక్కించుకోమంటుంది అమ్మ. మన్ను తినక మనువు దక్కదు... పియ్యి తినక పిల్ల దక్కదు... ' శాస్త్రం చెపుతుంది.

అసలు మనువు కుదరడానికే ఇంత మన్నూ తిన్నదీ, కాని మనువు దక్కింది లేదు. ఇప్పుడు చెడదా ? ....

అసలు అమ్మే ఈ ఏకాంతం ఏర్పాటు చేసిందీ ?!

కాలం మారుతోంది. మారుతున్న కాలంతోటే మనమూ మారాలి. మనం మారితేనే మన తలరాతా మారుతుంది - ఇవన్నీ అమ్మ మాటలు. అనుభవంలోంచి నేర్చుకున్నదంతా చెపుతుంది. అలా అని మారుతున్న స్థితిగతులన్నింటినీ జీర్ణం చేసుకోలేకపోతుంది. అలాంటప్పుడే మనసుని మండిస్తున్న మాటలన్నింటిని తనతో చెప్పుకొని విప్పుకొని చల్లార్చుకోవాలని చూస్తుంది.

" మా ముందల తరంలో పళ్ళెం సేర్చు సేసి ఆడపిల్లల్ని మగగుంటల సేత పసుపుతాడు కట్టించీవోలట. కాదంతే పంతులో... పెద్దవాళ్ళెవలో కట్టీసివోరట. మా తరం కొస్తోటికి పళ్ళెరంపోయింది. పశువుల్నాగ నోరు మూసుకు కూకుంతే.... బారాలవీ తేలితే...... సూపించినోళ్ళ మెడల కట్టీడమే. మగోడికయినా మాటాడ్డంకి లేదు. ఇకన మీతరం కొస్తోటికి కాలం తెల్లమిగిలిపోయింది. ఇకన్నీ పోతాయనుకున్నాను. పోయిన వేవో పోయినా మగోడికి రాజ్జిం వచ్చింది. రథం పట్టాల. ఏటి తక్కువయితే తలమీత్తంతాడు. ఇన్నాలూ డబ్బూ దస్కంతోటిసరి. ఇప్పుడు ఇంకేటి కోరితే అదే.. ఎలగ నడమంతలగే.. కాదంతే మనువే కాదు,..ఆడపిల్ల బతుకెప్పుడూ అతుకుల బొంతే.."

అనురాధకు తల్లి మాటలు యాదికొచ్చి తేరుకోలేదు.

" మనం రోజూ ఇలా కలుసుకోవాలి... " అనురాధ గుండెల మీంచి లేవకుండానే అన్నాడు భాస్కరం.

అతలాకుతలమవుతున్న అనురాధ నోరు విప్పలేదు.

" ఇలా చెప్పినట్లు వినే వాళ్ళుంటే నాకు చాలా ఇష్టం.. " అని భాస్కరం మెచ్చుకున్నాడు. అనురాధ ముఖాన్ని ముద్దులాడాడు.

అనురాధ పరవశించిపోలేదు. తిరిగి వాటేసుకోలేదు. ఒక్క ముద్దూ పెట్టలేదు.

" నీకు ఇంకా భయం పోలేదు ? లేకపోతే పెళ్ళయితేగాని ముద్దుపెట్టవా ?"

అనురాధను గమనించిన భాస్కరం అడిగాడు.

అనురాధ సమాధానమివ్వలేకపోయింది.

" ము.. మ్ముద్దంటే చేదా. .. నీకా వుద్దేశం లేదా ?.. " పాడుతూ తన బుగ్గని అనురాధకు అందించాడు భాస్కరం.

కదలికలేని అనురాధ పెదాల్ని తన బుగ్గలకు ఆనించుకొని, ముద్దు పెట్టించుకొన్నాకే తన చేతుల్లో వున్న ఆమె ముఖాన్ని వదిలిపెట్టాడు. తర్వాత బద్ధకంగా ఆమె మీదనే దొర్లాడు.

అనురాధ గుండెలు నలుగుతున్నాయి.గుండెలో అమ్మ చెప్పిన మాటలూ నలుగుతున్నాయి.

" ఆడపిల్లకి సంబంధం కుదరడం ఎంత కష్టమో .. తాళి కట్టించుకొనేవరకూ దాన్ని కాపాడు కోవడం అంతకంటె మరీ కష్టం. అందుకోసం తల్లిగా నా అనుభవాలు నీకు పనిరావు. అవన్నీ పాత పాఠాలు. కొత్త పాఠాల్ని నీ అనుభవాలు నీకూ నేర్పిస్తాయి. ఆడపిల్లకి పెళ్ళి చెయ్యడమంటే ఆ పిల్ల ధనమాన ప్రాణాల్ని ఓ అయ్యచేతిలో పెట్టడమే కదా ? అలాంటప్పుడు పెళ్ళికి ముందు కోరినట్టు నమ్మకంతో ఇచ్చేధనంలాగే మానం కూడా ! ధనానికి రాతకోతలుంటాయి. సాక్ష్యాలుంటాయి.కొన్ని సందర్భాల్లో అందుక్కావలసిన పత్రాలుంటాయి.

మరి మానానికి అలాంటి రాతకోతలుండవు. రహస్య ప్రదేశాలు వుంటాయి. బహిరంగమే అయినా గోప్యమయిన విషయమది. వీటికి సాక్ష్యాలు వుండవు. చాటుమాటుగా సాగిపోతుంటాయి. అందుకు కావలసిన పత్రాలుండవు. పాతివ్రత్యనియమం మాత్రం వుంటుంది. నెలతప్పడం, తల్లికావడం మానాన్ని ధృవీకరించినా అవి పెళ్ళిళ్ళలో చెల్లవు. పైగా చెడగొడతాయి. జాగర్తగా వుండు.. "

పెళ్ళంటే కత్తి మీద సామన్నట్టు ఇలానో ఇంకబాగానో తల్లి చెప్పిన విషయాల్ని అర్థం చేసుకుంది అనురాధ. ప్రమాదమని తెలిసీ మరో ప్రమాదంనుండి తప్పించుకోవడానికి తలవంచక తప్పలేదు.

భాస్కరం చెమట వాసనతో వున్న ఖాకీ దుస్తుల్ని తీసి వేసుకున్నాడు. పౌడరు పూసుకొని, తల దువ్వుకొని 'ఫ్రెస్సుగా వున్నా'ననుకొని వెళ్ళి తులుపుగడియతీసాడు. వీధిలోని పిల్లలెవరో అవతలి గడియతీసినట్టుగున్నారు. ఏదో గుర్తుకొచ్చినట్టు భాస్కరం బయటకు నడిచాడు.

అనురాధ చేజారిన కాలాన్ని వదిలి చేతిలో వున్న చీరని చుట్టుకుంది. జారకుండా పైటని సర్దుకుంది.

ధనమాన ప్రాణాల్ని అద్వాన్నుగా అర్పించి పెళ్ళి ప్రమాదం నుండి తప్పించుకొని తాళి కట్టించుకుంది అనురాధ.మరో ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించలేకపోయింది. గుర్తించిన తరువాత కూడా గుండె విప్పి తల్లికయినా చెప్పుకోలేకపోయింది. భాస్కరం ట్రైనింగ్‌వల్ల పెళ్ళి నాటికే దిగేడు. పెళ్ళి జరిగాక తిరుగుల్లు మరుగుల్లు.. చుట్టాలు బంధువులు చుట్టి వుండటాన కడుపులోని విషయం కక్కలేకపోయింది. కక్కాక 'విషమని' కన్నారింట్లో విడిచి పెట్టాడు భాస్కరం.

విడవని కన్నీళ్ళ వర్షం కురుస్తూనేవుంది !

***   ***   ***

" మనిషి పుటుక పుట్టలేదా ? మనిషి జన్మ ఎత్తలేదా ?"

ఆ మాటతో అనురాధ తలెత్తి చూడలేదు. వంచిన తలకు పాదాలేకాదు, ఎత్తుగా వ్ను పొట్టా అగుపించలేదు. కళ్ళనిండా నీళ్ళూరి చూపుని కప్పేసాయి. ద్వారాన్ని దాటలేదామె.

" పిలుపు చేసిందాక కొత్త పెళ్ళి కూతురు రాకూడదు, అందులోనూ ఒట్టి మనిషివికాదుగా.. అయినా ఆడపిల్ల అత్తారింటికి పురిటికి రాదు.. మరి నీయమ్మ చస్తే చెప్పు..."

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

" ఏటే నీకు సీమూ నెత్తురు వుందా ? వల్లు చిల్లులు పడడం లేదా ?'

కామాక్షమ్మ మాటల్ని పట్టించుకోకుండా ద్వారం దాటి ఇంట్లోకి అడుగుపెట్టబోయింది అనురాధ.

ద్వారం దగ్గరే నిలబడివున్న కామాక్షమ్మ ఇంట్లోకి రానివ్వకుండా చెయ్యి అడ్డం పెట్టి నిల్చొంది. ఆవిడ ముఖం నల్లబడివుండి, ముక్కుపుటాలు అదరడం వల్ల ముక్కురంధ్రాలు సంకోచవ్యాకోచాలు చెందుతున్నాయి. ఆమె వెనకాల కొడుకు భాస్కరం, భాస్కరం తండ్రి ఇంకా మరో ఇద్దరు పెళ్ళి పెద్దలు నిలుచొని వున్నారు.

అనురాధ వెనకాలే నిలబడ్డ సరస్వతమ్మ అందర్నీ చూసి " ఎళ్ళమ్మా.. ఎళ్ళు.." అని కూతురి వీపు తట్టింది.

అనురాధ ద్వారంమీద పాదం మోపింది.

" ఏటే నీ ధైర్యం లమ్డీ.. అడుగుపెట్టావంటే కాలిరిసేస్తాను... ఫో.. ఫో... బయటికి. నిన్నింట్లో పెట్టుకుంటే కోడల్ని ఇంట్లో పెట్టుకున్నానని అనదీలోకం. పిల్లల తల్లిని తెచ్చిపెట్టుకున్నానంటుంది.. మాపరువు తియ్యకు .. వెళ్ళు.. ' చేతులెత్తి మొక్కింది కామాక్షమ్మ.

అనురాధ మోపిన పాదాన్ని వెనిక్కితీసుకొని గుడ్లు నిలేసి చూసింది. ఆమెని పక్కకు లాగి ముందుకొచ్చిన సరస్వతమ్మ కామాక్షమ్మ పాదాలు ముట్టి " పాపం పుణ్యం ఆలిద్దరికీ తెలుసు . ఆపైన ఆ పరమేస్పరుడికే తెలుసు. మనం కంటికి కనపడ్డదాని గురించే గుండ పిండయిపోతన్నాం. కాని కంటికి కాని కంటికి కనపడందేటో మనకి తెల్దు.. " ఇంకా చెప్పబోయేదే, కాని ఆ అవకాశమివ్వలేదు కామాక్షమ్మ.

" హరికతలు చెప్పకు మాకు. ఇంకెక్కడైనా చెప్పు. గెంజిపోసినోళ్ళు గెంజిపోస్తారు. ఏరిగీసినోళ్ళు నోట్లోరిగేస్తారు.."

ఛీ c ' ఛీత్కారంగా వుమ్మింది కామాక్షమ్మ. " ఈదిల నిలబెట్టే మాట్లాడతన్నావు వొదినీ,... బాబూ బాస్కరంబాబు నువ్వయిన నోరిప్పవేమి ? నోట్లేటుంది ? .. " అడిగింది సరస్వతమ్మ.

" ఎవరే నీకు వదిని ? ఇంకో దపా అలాగ పిలిసావంటే మర్యాద దక్కదు సుమీ.. ఏటీ ? ఈదిల నిలబెట్టేనామా ? లేకపోతే మీలాంటి సానుల్ని ఇంట్ల.. ఇంట్లెట్టుకోవాలా ? మీము వీధిల పడిపోవాలా ?.. " నిలదీసింది కామాక్షమ్మ.

తల్లీ కూతుళ్ళలాగే తలలు దించుకు దోషుల్లా నిలబడ్డారు.

వాళ్ళింకా అలాగే వుండడం భరించలేనట్టు విసుగ్గా భాస్కరం , అతగాడి తండ్రి కామాక్షమ్మ వేపు చూసారు.

" ఏమయ్యా మధ్యవర్తులూ మన్ను తిన్నట్టు మాటాడరేం ? ఇన్నాళూ మీము ఎలాగ బతికేమో మీకు తెలీదా ? గుట్టు గుమ్మానికి రాకుండా బతికినాం . అలాంటిది ఈ లంజలిద్దరూ మా పరువు తీస్సినారు. ఇలాంటోళ్ళని ఊరికే వదలకూడదు. ఉరికంబమెక్కించియ్యాల... " పెళ్ళి పెద్దల్ని చూస్తూ అంది కామాక్షమ్మ.

" ఏటి మాట్లాడుతాం ? ఇందల మాట్లాడ్డానికింకేటీ లేదు. ఎవుల తోవ ఆలు సూసుకోడమే.." తమ తోవ తమదన్నట్టు మాట్లాడేరా పెద్దలు.

అప్పటికే వీధిలోని జనం పోగవుతున్నారు.

కొద్దిసేపు నిశ్శబ్దం...

" నీ కూతురయితే ఇలాగేనంటావా తల్లీ " మన్నింపుగా అడిగింది సరస్వతమ్మ.

" ఏటి ? నా కూతురా... నా కూతురయితే నరికేద్దును . అంతకీ నరకడానికి చేతులు రాపోతే ఇంత విషమిచ్చి చంపేదునుగాని ఇలాగ సిగ్గుచచ్చి వీదెక్కి పోను.. " కామాక్షమ్మ కడా మాటగా అని ముఖం మీద దబ్బున తలుపు వేసింది.

అనురాధకు ఏడుపు రాలేదు. మనిషి కొయ్యబారిపోయింది. మెదడూ శరీరంలాగే మొద్దుబారిపోయింది. అలాగే వుండిపోయింది. సరస్వతమ్మ పరిస్థితీ అలాగేవున్నా " ఏం చేద్దామా " అని ఇంకా ఆలోచిస్తూనేవుంది.

" ఇలాగెంతకాలం ఈదిలకూకున్నా ఆయమ్మ ఇంట్లెట్టదు..."

" ఆయమ్మేనేటి ఎవులు మాత్రం ఇంట్లెడతారు ?"

" అయినా కడుపు తీయించీసి,కామాపు చేయించీ వలసింది ."

" ఏలగేలగ మేలుకోక ఇప్పుడంతేటి సుకము ?"

" ఎన్నయినా ఇలాటివి ఈదిలబడితే తేలవు.. తాపిమీద ఎప్పుడు తేలాలో అప్పుడే తేలుతాయి. అంతదాక ఓపిక పట్టాల. కోడిగుడ్డు వారిస్తే సట్టిడు..."

మనిషిదో మాట !

నోటిదో పాట !

తిరిగి ఇంటికెళ్ళిపోవడమొక్కటే బాట ! అందుకనే తల్లీ కూతుర్లు తమ ఊరు ప్రయాణమయ్యారు.

రోజు గడిచి పోడమంటే నెత్తిమీదకి వేలాడుతున్న కత్తి దిగుతున్నట్టుగా గుండె గుండె దడ దడగా వుంది. అందుకనే నిద్రాహారాలు మాని సరస్వతమ్మ తెలిసిన దారలన్నీవెతికింది. ' నేటీమందు ' లని నాటువైద్యం చేయించాలనుకుంది. కాని పిల్లదక్కదని అందరిదీ ఒకటే మాట !

ఒక ప్రాణం కారు, రొండు ప్రాణాలు బలిమిన చచ్చిపోవడం బరాయించలేకపోయింది సరస్వతమ్మ. ఇన్ని అపసోపాలు పడ్డదీ, అవమానాలు పడ్డదీ కూతుర్ని.. పాతికేళ్ళ కూతుర్ని చంపుకోవడానికి కాదని అనుకుంది. కాని ఆమె వున్నది ఊరు. అడవి కాదు. అందుచేత సూటిపోటి మాటలు వుంటాయి. దాచుదమంటే దాగేది కాదు. కళ్ళకవుపిస్తున్నదే కూతురు బతుకు.

భాస్కరాన్ని వల్లో వేసుకుందుకే సరస్వతమ్మ కూతుర్ని పురమాయించిందని, లేకపోతే ఇన్ని సంబంధాలు కానిది ఈ సంబంధమే పారడమేమిటి, అవడమేమిటన్న మాటా పుట్టుకొచ్చింది. అన్నివేళలా అసిపోదని.. అందుకే కూతురు కడుపయ్యిందని, ఆడుపోలీసోడామరేటా ?... చక్కగా కుదిర్చేసినాడని, సరిపోయిందని కొందరు సంతృప్తి పడ్డారు.

" ఇలాటి సానులవల్లే లోకమిలాగ తయరవతంది. మరేటి.. ఇలాటోలున్న ఈది ఇంకేటుంది ?.. మన పిల్లలేటవుతారు.. సెడిపోరా.."

సరస్వతమ్మ దిగమింగుకోలేకపోయింది.అనసూయ పిన్ని రావడమే మానీసింది. మీనాక్షత్త మొదట్లో దొంగల్ల దోవల్ల ఇంటికొచ్చినా ఇవుడిపుడే మామూలుగా వస్తోంది. ' అదలాటిసానే' గిట్టనివాళ్ళు మీనాక్షత్తనీ అన్నారు.

" పెళ్ళయ్యిందాక ఆగలేక వెచ్చగ ఒడిలో పడీసుకుందామని అనకుంది. కాని ఒడే కాలిపోయింది.."

అనురాధ జీర్ణించుకోలేకపోయింది. జవాబివ్వలేకపోయింది. పెళ్ళయిన దగ్గర్నుంచీ నోరుండీ మూగదైపోయిన కూతుర్ని తలచుకొని సరస్వతమ్మ కుమిలిపోయింది. వసపిట్టనిపించుకున్న కూతురు నాలుకలేనిదయిపోవడం... నోరుకుట్టుకోవడం తన మూలకంగానేనని ఏడ్చింది. కాని తనతో ఇముడ్చుకోలేకపోయింది.

ఎందుకంటే తను వున్నది ఊరు. ఊరన్నాక కట్టుబాట్లు, మంచిచెడ్డలు.. ఇంకా నలుగుర్లో కలిసి బతకడమని చాలా బంధనాలుంటాయి. అవన్నీ తెంపుకొని తెగువగా బతకగలగినంత ధైర్యంలేదు. మిగిలిన సెక్కాముక్కా నేలని నమ్ముకొంది. అందకు పనులకీ పాకులకీ ఆదరవు పడక తప్పదు.

ఊర్లో వెలివేసుకొని, ఉట్టికట్టుకు ఊరేగడమంటే ఉరిపోసుకొని చావడమ్మనంత భయం కలిగింది సరస్వతమ్మకు . పైగా కూతురిక్కడుంటే ఎత్తరడమటుంచి ఇగిరిపోతుంది, ఇంకిపోతుంది ' అనుకుంది.

ఉన్న బంధువులతో బంధనాలు ముందే తెగిపోయాయి. పోని అనురాధని తవుడు తాతగారింటి పంపిస్తే...? ఆలోచన వచ్చింది. నాయినమ్మ లేదు. తాత ఒక్కడే. తెలిస్తే తట్టుకుంటాడా ? సరస్వతమ్మ సందేహించినా అంతకుమించి గత్యంతరంలేక కూతుర్ని బయలుదేరించింది.

అల్లుడి మనసుకరిగి తీసుకెళ్ళాడని, అమ్మా అయ్యా ఒప్పుకోక వేరే ఊర్లో వుంచడానికి అడిగిన వాళ్ళకీ అడగని వాళ్ళకీ చెప్పింది సరస్వతమ్మ. ఊర్లో పొక్కకుండా వుండడానికి పుట్టెడు అబద్దాలు ఆడింది. పొగచూరకుండానే కూతుర్ని తాతగారింటికి దిగబెట్టి వెనుతిరిగివచ్చింది.

ముద్దుల మనమరాల్ని చూసి ముచ్చట పడిపోయాడు తవుడు తాత. మనవరాలి కళ్ళలో కొడుకుని చూసుకొని జ్ఞాపకం తెచ్చుకున్నాడు. ఏయే జ్ఞాపకాలు కుళ్ళబ్యట్టాయో కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు. మనవరాలి కథ విన్నాక మరి మాటాడలేకపోయాడు. వారం పొద్దయి అన్న ముట్టలేకపోయాడు. అనురాధని ఏడిపించకూడదని అదో విషయం కాదని మాట్లాడేవాడు.

" మీనాయన మీ యమ్మకి తాళి కట్టి, సచ్చిందాక కలిసి నడుస్తానని, పేణమున్నదాక పట్టిన సెయ్యిదలన్నని సత్తెపెమాణకంగా పెళ్ళి సేసుకున్నాడు. కావమ్మా ఆడు.. ఎటుపోండో వదిలీసిపోండు. మీయమ్మగాని బతకడం మానీసిందా ? నిన్నుగాని పెంచడం మానీసిందా ? నువ్వూ అంతే.. " తాతయ్యని ఒకటేమాట. అది బతకడానికి బలమైన మాటైంది అనురాధకి.

అక్కడికి నెలగడిచింది.ఏడోనెల తిరిగిపోయింది.

కడుపులో బిడ్డతిరిగినట్లనిపిస్తోంది. ఏవేవో ఊహలు ఊపిరి పోసుకు ముందుకు వస్తుండేవి.లేత చేతులు కన్నీళ్ళని తుడుస్తున్నట్లు కలలుకనేది. నాన్నేడని ప్రశ్నించి, చూపించమని అల్లరిపెడుతున్నట్టు భ్రమపడిభయపడేది. ఆయా సందర్భాలలోనే ఎవరో గుండెలో చెయ్యిపెట్టి తిప్పి కెలుకుతున్నట్లనిపించేది. భరించలేకపోయేది.

భాస్కరం కోసం తెలుసుకొనే ప్రయత్నం చేసేది. తెలుసుకొని ఏం చేసేది ? ఎలా సాధించేది తెలిసేది కాదు.

పోలీసులకి చెప్తే ? పోలీసయిన భాస్కరం గురించి పోలీసులకు చెప్పేదేముంది ? తాతయ్య నిట్టూర్చేవాడు.అనురాధలో ఆశ చావలేదు.తాతయ్యకి చెప్పకుండా భాస్కరం పనిచేసే ఊరు వెళ్ళి, అక్కడున్న పోలీసుఠాణాని కనుక్కొని వెళ్ళింది. పోలీసుఠాణా అడ్రసు అడిగితే అంతా జాలిగా వింతగాచూసారు.

భాస్కరం వున్నాడో లేడో తెలియలేదు. అడగకముందే లేడన్నారు.

" ధైర్యంగలదానివో.. పోలీసుస్టేషన్ దాక వచ్చావ్, అందులోనూ ఒక్కర్తివి..."

ఒక పోలీసాయన మెచ్చుకున్నాడు.

" ఎంత ధైర్యం లేకపోతే ఇంత అద్వాన్ను గా ఉంటుంది ? " అనురాధ కడుపు మీదకళ్ళుపెట్టి అన్నాడు ఇంకొకడు.

అందరూ ఆపలేనంతగా నవ్వుకున్నారు.

" మోసపోయిన వాళ్ళకి ప్రేమ పెళ్ళిళ్ళు జరిపిస్తాం. నీకు జరిపిద్దామంటే ఆల్రెడీ పెళ్ళి చేసుకున్నావ్. శోభనం రోజు కొడుకు చేత పాలు పంపించేద్దుమనుకున్నావ్.. అవునా.. "

అనురాధ కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. దుఃఖం పెల్లుకుబి వచ్చింది. అయినా వదిలి పెట్టేలా లేరు. ఒకరి మొఖాలొకరు చూసుకుంటున్నారు. నవ్వుతున్నారు. రేటంతన్నారు. ఇది ఎన్నో కడపన్నారు ? భాస్కరం లేడుగదా అతగాడొంతు డ్యూటీ చేసెయ్యాలా అన్నారు. కళ్ళు తిప్పారు. లాఠీ తిప్పారు. ఏ సెల్ ఖాళీయో ఒకర్నొకరు అడుక్కున్నారు. నాలిక్కినరం లేదని నిరూపించాయి వారి మాటలు.పట్టలేని ఉక్రోషంలో మాటలు రాకపోయినా తుపేమని కసిగా వుమ్మింది. ఎవరో కసిగా ముందుకు రాబోయారు. మరెవరో ఆపారు.

(మిగతా 22 వ పేజీలో )

ని మహిళా సంఘం కదిలి వెళ్లిపోయింది.

అక్కడికి చాలాసేపు గడిచి తేరుకున్నాక తాతయ్య తనింటికే అనురాధని తీసుకుపోతానన్నాడు. సరస్వతమ్మ కాదనలేదు. కూతురు పురుడు పోసుకున్నదాక వుండాలనుకుంది. అనురాధ తవుడుతాతతో సరస్వతమ్మ వెంటరాగ ఊరు చేరింది.

అక్కడి కోవదిహేన్రోజులు గడిచేసరికి నెలలు తిరిగి పసికందుని నేలకు దింపి తల్లయింది అనురాధ. తాతయ్య సంబరపడ్డాడు. సరస్వతమ్మ సంబరపడింది.

కానీ, ఆమె సంబరం నిబడడంలేదు. ఏ క్షణానికా క్షణం నీరు కారుతూనే వున్నది.

అనురాధ తన అనుభవాల్ని అసహ్యించుకున్నంతగా ఆలేత స్పర్శానుభూతుల్ని అసహ్యించుకోలేకపోయింది. వెచ్చని తన పొత్తిళ్లలో బిడ్డని వుంచి రక్షణ వలయంగా చేతుల్ని చుట్టి కౌగిలించుకుంది.

రెక్కల పురుగులు కొన్ని బుడ్డీని తాకి రాలిపోతూవుంటే, మరికొన్ని మంట తగిలి కాలిపోతూవుంటే-అవి కూడా రెక్కలు తెగినా ఆగకూడదన్నట్టు గది నాలుగు మూలలా పాకిపోతున్నాయి. పసికందు ప్రపంచంతో సంబంధం లేనట్టు నిదురపోతోంది.సంబంధం వున్నట్టు ఏపాడు కలో కదిపిందేమో ఉలిక్కిపడింది.

*** *** ***

"ఆడదాన్ని పుట్టుక్కేటి ఇలువుంది?"

ఆమాటతో అనురాధ తలెత్తి చూడలేదు. తన పక్కలోని పసికందు వంక చూసుకుంది. ఆ పసికళ్లు పచ్చగా పరవశంగా చూస్తున్నాయి. నోట్లోని రొమ్ముని లేతపెదాల్తో చప్పరిస్తోందా చిన్నారి.

"ఇదీ ఆడపిల్లే. దీనికి బతుకులేదు. ఇంకా ఆడదానిది మనిషి జల్మగా లెక్కకట్టలేను. దీన్ని పురిట్లోనే సంపెయ్యాలి!"

అప్పుడు అనురాధ తలెత్తి చూసింది.

తను పడుకున్న మంచానికెదురుగా సరస్వతమ్మ నిలబడి వుంది. ఆమె చూపులు పసిదాన్ని చుట్టుముట్టాయి. తల్లి అలా చూడ్డం అనురాధకు వణుకొచ్చింది.బిడ్డని చేతుల్లోకి తీసుకుని కూర్చుంది.

ఆ అపరాత్రివేళ ఇల్లు నిశ్శబ్దంగా వుంది. చింతగిర్ల రొద, కప్పల బెకబెక కలగా పులగంగా వుండి వింత శబ్దం వినిపిస్తూవుంది. మధ్యమధ్యలో బిడ్డ పాలుని చప్పరిస్తున్న చప్పుడు మరీ చిన్నగా వినిపిస్తూంది.

"దాన్ని ఇటియ్యి..." బిడ్డకోసం చేతులు చాచింది సరస్వతమ్మ. ఇవ్వనన్నట్టు మరింత గట్టిగా పట్టుకుంది అనురాధ.

"దీని పుట్టుకి కారణమయినోడు మట్టిగొట్టుకు పోతాడనుకున్నాను. గానాడు పోలేదు... ఆడి ఉజ్జోగమూ పోలేదు..." సరస్వతమ్మ కోపాన్ని దిగమింగుకోలేని స్థితిలో మాటలు రావడం లేదు.

భాస్కరాన్ని సస్పెండు చేసినా, అని పోలీసు డిపార్ట్మెంటు చెపుతున్నా - ఆరాతీసిన ప్రజాసంఘాలవల్ల ఇంకా అతగాడు ఉద్యోగం చేస్తున్నట్లే తెలిసింది. అదే విషయమిప్పుడు సరస్వతమ్మకు తెలిసి, చల్లారిపోయిందనుకున్న నిప్పు రాజుతున్నది. మనిషి కుతకుత వుడుకుతున్నది.నక్సలైట్లు పేరుమీద అమాయకుల్ని కాల్చి చంపినందుకు పౌరహక్కుల, ప్రజాసంఘాలవాళ్ళు పోరాడగ భాస్కరాన్ని అతనితోపాటు మరో అయిదుగుర్ని సస్పెండు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. కాల్పులు జరిగిన నాలుగేళ్ళకు ఈ చర్యతీసుకున్నారు. అందువల్లనో ఏమో అనురాధ కారణంగా ప్రత్యేకించి ఏ చర్యా తీసుకోలేదు. మహిళా సంఘం వేసిన కేసుకు అప్పుడప్పుడూ అతగాడు హాజరవుతున్నాడు.

కాల్పులతో సంబంధం కలిగివున్న భాస్కరంతోపాటువున్న అయిదుగుర్ని గ్రే హౌండ్స్‌లోకి ప్రభుత్వం తీసుకున్న విషయం.. వాళ్ల ఉద్యోగాలు ప్రమోషన్‌గా మరీ మారిన విషయం పొక్కకుండా వుండలేదు.

భాస్కరం మళ్ళీ పెళ్ళి కూడా చేసుకున్నాడు.

ఇవన్నీ ఎంతోకొంత అర్థమయి, అరాయించుకోలేక అప్పటికితాలలేనితనంతో సరస్వతమ్మ బయట పడుతోంది.

"ఈ పిల్లకి జలమ్మిచ్చి నీ బతుకే బుగ్గయి పోడం బరాయించలేను. నీను బరాయించలేను. నా వల్ల కాదు. ఆడికి.. దీనబ్బకి లేని బాధ నీకెందుకు ? పిల్లనిటియ్యి..." సరస్వతమ్మ అనురాధ చేతిలోని బిడ్డను ఇవ్వమని చేతులు సాచింది.

తల్లి పరిస్థితి చూస్తూ అర్థంకాక బిడ్డనివ్వలేదు అనురాధ.

"అమ్మా.. రాధమ్మా.. నువ్వూ నాలాగ మొగుడుండీ ముండవు కాకూడదే. కాకూడదు. తల్లీ.. మొగుడు సచ్చి గాజులొరిపిస్తే బాదలేదే.. గానోళమ్మా ఇనాగయితే గాజులు గలగలమంటాయి. గుండెలోన గూటాలు దింపుతాయి. నువ్వు తట్టుకోనేవు. వయస్సచ్చిందాక సెరమ్ము సచ్చిపోదే. నా మాటినే. రోజూ నువ్వు సావలేవే. అడ్డాల్లో బిడ్డుంటే ఏ అయ్యానీ సెయ్యట్టుకోడే.."

సరస్వతమ్మ ముందుకువంగి బిడ్డను అందుకోబోయింది.అనురాధ వెనక్కి వెనక్కి తగ్గింది. .

'అమ్మా c.. ' అని మాత్రమే అనగలిగింది.

"ఇందుంటే నీ బతుకు నీకు దక్కదు. దీన్ని వదిలించుకోయే..... వదిలించుకో.." అరిచినట్టుగానే అంది సరస్వతమ్మ. ఏదో పూనకం వచ్చినట్టే కూతురు మీదపడింది. అనురాధ భయపడిపోతూనే బిడ్డని మరింత గట్టిగా పట్టుకుంది.



బిడ్డ ఏడుపందుకుంది.

కయ్c... ' మన్న శబ్దం చిన్న గొంతునుండే వచ్చినా పెద్ద నిశ్శబ్దాన్ని బద్దలుగొట్టి ఆ రాత్రివేళ ఊరుని లేపేసాలావుంది.

సరస్వతమ్మ తన పెనుగులాటను ఆపలేదు.

అనురాధకు కాళ్ళు చేతులు ఆడక "తాతయ్య.. తాతయ్యాc........" అరిచింది.

వీధి తలుపు వేసివుండడంవల్ల 'ఏటైందమమ్మా.. ఏటైందే ..?" తాత గొంతు లోగొంతుకతో వినిపిస్తోంది.

పిల్లది కంకటిల్లిపోయి గుక్క పట్టింది. అనురాధ ఏడుస్తూ పిల్లని పట్టుకోవడంలో పట్టుసడలించింది. ఆ కొద్ది క్షణాల్లోనే సరస్వతమ్మ బిడ్డని తన చేతుల్లోకి లాక్కుంది.

"ఏటయిందర్రా.." తాతయ్య దగ్గుతూ అరుగుమీదినుంచి అడుగుతున్నాడు.

"ఏం చేస్తావమ్మా పిల్లని.. నా పిల్లని.." ఏడుస్తూనే అడిగింది అనురాధ.

సరస్వతమ్మ జవాబివ్వలేదు. అటూ ఇటూ చూసింది. అంతలోనే పెరటి వేపు బిడ్డతో సహ పరుగెత్తి తలుపు తీసింది. లోకమంతా చీకటిగా వుంది. ఆగకుండా కాలిసత్తువకొద్దీ పరుగుతీసింది.అప్పటికే అనురాధ కాళ్ళకడ్డంవడ్డ చీరని ఎగేసుకొని తల్లివెంట పరుగు తీసింది. "అమ్మా .. అమ్మాc .." అరుస్తూనే వుంది.

సరస్వతమ్మ వెనుదిరిగి చూడ్డం లేదు, ఆగడం లేదు. తాతయ్య చుట్టు తిరిగి పెరటికొచ్చి, తల్లీ కూతుర్ల వెనకే పడ్డాడు. ఊర్లో ఎవరెవరో లేచినట్లున్నారు. ఒకరోకరూ ఒకరివెంట..

కుక్కలు అరుస్తున్నాయి.కప్పలు గట్లమీదినుంచి కాలువల్లోకి బుడుక్ బుడుక్ మని దూకి అరుస్తున్నాయి. చింతగిర్లు గొంతు తగ్గించడం లేదు.

"అమ్మా... అమ్మా...... ఆగే c.." అనురాధ మాట కాదు. అరుపే .

"ఓలమ్మా.. ఓలమ్మా... ఆగే" బాగా వెనుకబడిపోయిన తాతయ్య అరుపు. ఆ అపరాత్రి కాళరాత్రి లాగేవుంది.

అనురాధకు బిడ్డను తలచుకొన్నకొద్దీ ఎక్కడలేని సత్తువా వచ్చింది. ఆ సత్తువతోనే పరుగులెత్తి తల్లిని అందుకుంది. తల్లి చేతిలోని బిడ్డను అందుకోబోయింది.

సరస్వతమ్మ నిలబడిపోయి, పెనుగులాడుతోందే తప్ప వదలడం లేదు.

ఇద్దరూ ఆయాస పడిపోతూ పాము బుసల్లా కలబడిపోతున్నారు. ఇంతలో పసికందు ఏడుపు ఆగిపోయింది.

నిశ్శబ్దం తప్ప.. మరేశబ్దమూలేదు.

ఇద్దరూ ఆయసాన్ని ఆపుకుంటూ ఊపిర్లు బిగబట్టారు.

"నాబిడ్డని చంపేసావా ? .. నాకన్న తల్లిని చంపేసావా ? .. రాక్షసీ.. కావలంటే నన్ను చంపు. ఈ భూమ్మీద ఆడవాళ్ళనందర్నీ చంపు.. అప్పుడయినా మన బాధలు తీరుతాయా ? .." అనురాధ కెర్లి కెర్లి ఏడుస్తూ తల్లి కాళ్ళ దగ్గరే కుప్పకూలిపోయింది.మళ్ళీ .. మళ్ళీ నిశ్శబ్దం...

ఏమాత్రం సందుదొరికినా నిశ్శబ్దం చప్పుడు చేస్తోంది.

చీలుస్తూ - ఎవరో వస్తున్న చప్పుడు....

సరస్వతమ్మ గతుక్కుమంటూ చూసింది. నిప్పుకి సెగతగిలి రేగినట్టు మనిషి కదిలిపోయి తన చేతుల్లో వున్న పసికందుని ఆ పక్కనే వున్న ముళ్ళ డొంకల్లోకి విసిరేసింది.

అంతే ........అ ంతదాక ఏ శబ్దమూ లేక చచ్చిందనుకున్న బిడ్డ, గుక్క తిప్పుకున్నట్టు ఏడుపు...

"నాబిడ్డ... నా బిడ్డ.." బతికివున్నదన్న ఆనందమేమో అనురాధ ముళ్ళడొంకల్లోకి నడిచి బిడ్డనందుకుంది.

ముళ్ళు గిరుకున్నాయేమో బిడ్డ వొళ్ళు చల్లగా తగిలింది.

బిడ్డ మరొక్క క్షణం ఏడుపులో గుక్క తిప్పుకుంది.

"నా తల్లే... నా కొండే.... నా బంగారcవే.." అంటూ బిడ్డను అక్కున చేర్చుకొని లాలిస్తూ రొమ్మందించింది. పిల్లది ఏడుపాపింది. ముళ్ళమీద కూర్చున్నా పట్టింపులేదు. తను పుట్టినదగ్గర్నుంచీ ఇంతవరకూ ముళ్ళమీద నడిచినందువల్లనేమో...

అనురాధని ఆ స్థితిలో అలా ఆ మసక వెలుగులో ఆమె కళ్ళలోకి చూస్తూ వుంటే సరస్వతమ్మ ఒంట్లోని వుడుకు తగ్గింది.

బిడ్డకు పాలివ్వడంలో అనురాధ పొందుతున్న తన్మయత్వాన్ని చూసి సరస్వతమ్మ కన్న కడుపుని గుర్తించకపోలేదు. ఆమె కడుపులోని పేగేదో కలుక్కుమంది. అనురాధకు దగ్గరాగా వచ్చి ఆమె వీపుకు తల ఆన్చి కూర్చుండి పోయింది సరస్వతమ్మ.

పసిపిల్లయిపోయి ఆప్యాయంగా తాకిన తల్లిని చూసి "నాకు నాన్న లేడు. బతకలేదా ? నాలాగే నాకూతురున్నూ.." గట్టి పడ్డ మనసుతోనే ఆ మాటంది అనురాధ.

ఎందుకో సరస్వతమ్మ వెక్కివెక్కి ఏడుస్తూ తన ముఖాన్ని కూతురువీపుకేసి రుద్దుతోంది.

కొద్ది సేపటికే తాతయ్యని తీసుకొని వచ్చినవాళ్ళు ఆ దృశ్యం చూసి అలాగే నిలబడిపోయారు.

తాతయ్య కళ్ళలో నీళ్ళూరాయి.

ఆకాశం మబ్బు చీకట్లని తొలగించుకుంటున్నట్టుగావుంది.

ఆక్షణంలో కూడా తన కోసం నిలబడీ కలబడ్డ ఆడవాళ్ళూ, మగవాళ్ళూ వాళ్ళ సంఘాలూ అనురాధ స్మృతి పథంలో మెదిలాయి. తూరుపు దిక్కున సూరీడు తొంగి చూడబోతున్నట్టు వెలుగుతూరుతోంది.

*